S TV SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక | తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 51 | ఎడిటర్ : విక్రం కుమార్ | మంగళవారం 2 డిసెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



# సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే

## ఓటమిని కూడా అంగీకరించలేని విపక్షం

### సభా సమయాల్లో డ్రామాలు వద్దు....

### విపక్షాలకు ప్రధాని మోడీ చురకలు

**న్యూఢిల్లీ :** బీహార్ పరాజయాన్ని కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ప్రతిపక్ష కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఆయన సూచించారు. ఈ మేరకు ప్రతిపక్ష ఇండియా కూటమిపై నరేంద్ర మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా సోమవారం పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సమావేశాల్లో అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నట్లు

మిగతా 4 లో

## విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

### మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం



4



# దశాబ్దాల కరువును పారదోలుతాం

## సర్పంచ్‌లుగా మనవారినే గెలిపిస్తే మంచిది

- పాలమూరు బిడ్డగా ఈ గడ్డను అభివృద్ధి చేస్తా
- బూర్గుల తరవాత నాకే అవకాశం ఇచ్చారు
- గత పదేళ్ల బిఆర్ఎస్ కాలంలో తీవ్రనిర్లక్ష్యం
- ఉమ్మడి ఏపిలోనూ.. తెలంగాణలోనూ జిల్లా నిర్లక్ష్యం

### నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తా

### మక్తల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**నారాయణపేట :** పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులను పదేళ్లపాటు గత బిఆర్ఎస్ పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ, ప్రత్యేక తెలంగాణలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ ప్రాంతానికి ఏదైనా చేయాలని గతంలో ఏ నేత కూడా అనుకోలేదని విమర్శించారు. అందుకే ఈసారి ఇక్కడి ప్రజలు 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించారన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో

మిగతా 2 లో

# 11 ఏళ్లుగా ప్రభుత్వం అణచివేత ధోరణి

- గత సమావేశాల్లో హడావిడిగా 12 బిల్లు ఆమోదం
- ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ విపక్షనేత ఖర్గే
- ధన్‌కడ్‌కు ఉచిత వీడ్కోలు దక్కలేదని రాజ్యసభలో ప్రస్తావన
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

పార్లమెంటరీ మర్యాదలను, పార్లమెంటరీ వ్యవస్థను గత 11 ఏళ్లుగా ప్రభుత్వం అణిచివేస్తూనే ఉందని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. గత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు హడావిడిగా ఆమోదించారని, కొన్ని బిల్లులు కేవలం 15 నిమిషాల్లో ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించారని గుర్తుచేశారు.



4

# పత్తి కొనుగోళ్లకు తొలగిన అడ్డంకి

### జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో తుమ్మల చర్చలు

పత్తి సేకరణకు అడ్డంకులు తొలిగాయి. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లకు అంగీకరించాయి. దీంతో రైతులకు ఇక్కట్లు తప్పనున్నాయి.



02


# పెన్షన్ల పంపిణీ ఏపీలోనే ఎక్కువ

## సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసి చూపాం

- రాష్ట్రాన్ని గాడిలో పెట్టే పనిలో ఉన్నాం
- అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం
- గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి
- మహిళలకు ఉచితబస్సు, సిలిండర్లు ఇస్తున్నాం
- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు

**ఏలూరు :** సూపర్ సిక్స్ పథకాలను సక్సెస్ చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పించన్లకు ఏపీ కంటే ఏ రాష్ట్రం కూడా ఎక్కువ ఖర్చుపెట్టడం లేదని తెలి ఓపారు. సోమవారం ఏలూరు జిల్లాలోని గోపీనాథపట్నంలో చంద్రబాబు పర్యటించారు. మహిళ నాగలక్ష్మికి పెన్షన్ అందజేశారు. నల్లమాడులో స్టాళ్లను సీఎం, మంత్రులు పరిశీలించారు. అనంతరం ప్రసంగించారు. తాను, తన మిత్రుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ఒకే విధంగా ఆలోచిస్తామని పేర్కొన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారని తెలిపారు.

మిగతా 5 లో



3



కేరళ సీఎం పినరయ్ విజయన్‌కు

## ఈడీ నోటీసులు

రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ

.. వివరాలు 3లో



## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ

యూపిలో ఒత్తిడికి లోనైన టీచర్ ఆత్మహత్య

.. వివరాలు 3లో

# విద్యుత్‌లో రూ.50వేల కోట్ల స్కామ్‌కు తెర

- కొత్త డిస్కమ్..థర్మల్ ప్లాంట్‌ల నిర్మాణంలో కమిషన్లు
- విద్యుత్ శాఖను ఎపి ప్రభుత్వం నడుపుతోందా?
- ఎన్టీపిసి తక్కువ రేట్లకే విద్యుత్ ఇస్తామంటే తీసుకోరా
- సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికే ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉండగా కొత్త డిస్కమ్ ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లోనే రేవంత్ యాక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. కమిషన్లను దండుకునేందుకే ఇలాంటి స్కామ్‌లకు తెరదీశారు.

3



# పత్తి కొనుగోళ్లకు తొలగిన అడ్డంకి

**హైదరాబాద్ :** పత్తి సేకరణకు అడ్డంకులు తొలిగాయి. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చొరవతో జిన్నింగ్ మిల్లులు పత్తి కొనుగోళ్లకు అంగీకరించాయి. దీంతో రైతులకు ఇక్కట్లు తప్పనున్నాయి. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లపై జిన్నింగ్ మిల్లులు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మధ్య నెలకొన్న ప్రతిష్టంభన తొలగింది. సీసీఐ తీసుకొచ్చిన కొన్ని నిబంధనలను రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు వ్యతిరేకించడంతో ఇటీవల కొనుగోళ్లు నిలిచిపోయాయి. దీంతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సమస్యపై దృష్టి సారించి.. సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలతో పలు దఫాలుగా చర్చలు నిర్వహించారు. ఈ అంశంపై కేంద్ర మంత్రులతో పాటు సీసీఐ సీఎండీతో మాట్లాడి.. నిబంధనల్లో మార్పులు చేసేందుకు అంగీకరించేలా ఒప్పించారు. దీంతో రాష్ట్రంలో నోటిఫై చేసిన మొత్తం 330 మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ఇప్పటి వరకు సీసీఐ మొత్తం 3.66 లక్షల టన్నుల పత్తిని సేకరించింది. రైతుల వద్ద నిల్వ ఉన్న పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేసేలా ఇకపై సీసీఐ, జిన్నింగ్ మిల్లులు పనిచేస్తాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# పది ఉత్తమ పోలీస్ స్టేషన్లలో శామీర్‌పేట

## కేంద్ర హోంశాఖ ఎంపికలో స్టేషన్‌కు చోటు




**హైదరాబాద్ :** తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపును చాటింది. కేంద్ర హోంశాఖ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లలో.. సైబరాబాద్ కమిషనరేట్‌కు పరిధిలోని శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఏడో స్థానాన్ని దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాన్ని సాధించింది. దీంతో శామీర్‌పేట స్టేషన్ అధికారులకు అభినందనలు వెల్లువెత్తాయి. పోలీస్ ఉన్నతాధికారులు స్టేషన్ అధికారులను అభినందించారు. దిల్లీలోని ఘాజీపూర్ ల్యాండ్‌ఫిల్ పోలీస్‌స్టేషన్ తొలిస్థానంలో ఉంది. ఏటా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న, వృత్తిపరమైన ప్రమాణాలను పాటిస్తున్న పది ఉత్తమ పోలీస్ స్టేషన్లను హోంశాఖ ఎంపిక చేస్తుంటుంది. ఈ ఎంపిక ప్రక్రియలో స్టేషన్ పనితీరు, పరిపాలనా సామర్థ్యం, ఫిర్యాదుదారులతో, బాధితులతో సిబ్బంది వ్యవహరించే తీరు, ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ రికార్డులు, డాక్యుమెంటేషన్ నిర్వహణను పరిశీలిస్తారు. ఈ అన్ని ప్రమాణాలలో శామీర్‌పేట్ స్టేషన్ ప్రతిభ కనబర్చడం ద్వారా దేశంలో ఏడో అత్యుత్తమ స్టేషన్‌గా, రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ సాధించిన ఈ ఘనత పట్ల ఆ స్టేషన్ సిబ్బందికి ఉన్నతాధికారుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏడీసీపీ పురుషోత్తం, ఏసీపీ మేడ్చల్ బాలగంగిరెడ్డితో పాటు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్.. మొత్తం సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా 10 ఉత్తమ పోలీస్ స్టేషన్లను ఎంపిక చేసే ఈ ప్రక్రియలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన శామీర్పేట్ పోలీస్ స్టేషన్ రాష్ట్రంలో అగ్రస్థానాన్ని, దేశంలో ప్రతిష్టాత్మకమైన ఏడో ర్యాంకును సాధించడం విశేషం.

# అనుమానస్పద స్థితిలో యువజంట మృతి

**రంగారెడ్డి,డిసెంబర్1 :** రంగారెడ్డి జిల్లా కొత్తూరు పురపాలక కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. అనుమానస్పద స్థితిలో యువతీ యువకుడు మరణించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన ఓ కార్మికుడు కొత్తూరు శివారులోని ఓ కంపెనీలో లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు. వారిద్దరూ స్థానిక బిస్కెట్ పరిశ్రమలో కార్మికులుగా పని చేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం తండ్రి భోజనానికి ఇంటికి రాగా.. తలుపు గడియ లోపలి నుంచి పెట్టి ఉంది. ఎంతసేపు తలుపు కొట్టిన ఎవరు స్పందించలేదు. దీంతో కిటికీ నుంచి తలుపు గడియ తీసి లోపలికి వెళ్లాడు. ఓ గదిలో అతడి కుమార్తెతో పాటు మరో గుర్తు తెలియని యువకుడి మృతదేహాలను చూశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనస్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. ఆ యువకుడు యువతిని హత్య చేసి ఆ తర్వాత తాను ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

# స్కూటీపై వెళుతున్న యువతిపై యాసిడ్ దాడి

## హుటాహుటిన ఎంజిఎంకు తరలింపు

**హన్మకొండ :** హన్మకొండ జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మరో యాసిడ్ దాడి ఘటన కలకలం రేపింది. ఒంటరిగా వెళుతున్నయువతిపై యాసిడ్ దాడి జరిగింది. కాజీపేట మండలం కడిపికొండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఓ యువతిపై యాసిడ్ దాడి జరిగింది. స్కూటీపై వెళ్తున్న యువతిని బండి ఆపి ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు యువకుల్లో ఒకడు యాసిడ్‌తో దాడి చేసి పరారయ్యాడు. దీంతో యువతి అరుపులకు స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకొని 108కి సమాచారం అందించారు. అనంతరం బాధితురాలిని చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై మడికొండ పోలీసులు ఆరా తీశారు. ఎంజీఎంలో ఉన్న బాధితురాలి వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు. యువతి అయినవోలు మండలం వెంకటాపురంలోని తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నట్లు సమాచారం.

# దశాబ్దాల కరువును పారదోలుతాం

మొదటి పేజీ తరువాయి

నిర్వహించిన ప్రజాపాలన– ప్రజా విజయోత్సవాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావొస్తుంది. రెండేళ్ల విజయోత్సవ సభను మక్తల్‌లో నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. స్వాతంత్య్రం వచ్చిన తొలినాళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి బూర్గుల రామకృష్ణారావు సీఎం అయ్యారు. ఆ తర్వాత 75 ఏళ్లలో ఎవరూ కాలేదు. ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ రాష్ట్ర సీఎంగా మీ ముందు నిలబడ్డారు. పాలమూరుకు ఏది కావాలన్నా చేసి మీ రుణం తీర్చుకుంటానని అన్నారు. దశాబ్దాలుగా పాలమూరు జిల్లా కరవు, వలసలకు మాత్రమే పేరు పొందింది. ఇక్కడి నుంచి ఎంపీగా చేసిన మాజీ సీఎం కెసిఆర్ కూడా ఈ జిల్లాకు ఏం చేయలేదు. ప్రాజెక్టులను పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. ఈసారి పాలమూరు బిడ్డను ప్రజలు గెలిపించి అధికారం కట్టబెట్టారని సీఎం రేవంత్ అన్నారు. కేసీఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ఆ అప్పులు తీరుస్తూనే.. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. అభివృద్ధిని అడ్డుకునే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించొద్దు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవాళ్లను గెలిపిస్తే.. గ్రామం అభివృద్ధి చెందదు. మంత్రుల వద్దకు వెళ్లి గ్రామానికి నిధులు అడిగే నేతలను సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలి. ఈసారి పాలమూరు జిల్లా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించాం. పదేళ్లు నిర్లక్ష్యానికి గురైన నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాం. ఈ ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకున్నారు. రైతులు నష్టపోవద్దని ఎకరాకు రూ.20 లక్షల పరిహారం ఇచ్చేందుకు ముందుకొచ్చాం. పాలమూరు జిల్లాలో కృష్ణానది పారుతున్నా.. ఇక్కడి నేలకు నీళ్లు అందలేదు. మాయగాళ్ల మాటలు విని.. ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు. ఇరిగేషన్, ఎడ్యుకేషన్‌లను ప్రాధాన్య అంశాలుగా తీసుకున్నాం అని సిఎం రేవంత్ అన్నారు. మక్తల్ పర్యటనలో భాగంగా రూ.200 కోట్లతో సమీకృత గురుకుల పాఠశాల సముదాయ భవనాలు, మక్తల్– నారాయణపేట మధ్య నాలుగు లైన్ల రోడ్డు, మక్తల్‌లో క్రీడాభవనం తదితర అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వనపర్తి జిల్లా ఆత్మకూరులో పర్యటించారు. రూ.151.92 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జూరాల దిగువన హైలెవల్ వంతెన నిర్మాణం, ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల ఆస్పత్రి నిర్మాణం వంటివి ఇందులో ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో, ప్రత్యేక తెలంగాణ సిద్ధించిన తర్వాత కూడా

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పట్టించుకోలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లాకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే.. ఆటోడ్రైవర్లను మాజీ మంత్రి కేటీఆర్ అండ్ కో రెచ్చగొట్టి తమ మీదకు పంపుతున్నారని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు సీఎం. తమ ప్రభుత్వంలో పేదలకు కూడా సన్నబియ్యం ఇస్తున్నామని గుర్తుచేశారు. మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. దేశానికి, రాష్ట్రానికి పాలమూరును ఆదర్శంగా మారుస్తామని వివరించారు. ఎన్ని నిధులు కావాలన్నా ఇచ్చేందుకు సిద్ధమని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వంలో ఇరిగేషన్‌తో పాటు ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి పేద బిడ్డకు చదువు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు ప్రారంభించామని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

ఇప్పటిదాకా మక్తల్ నారాయణపేట కొడంగల్‌కు సాగునీరు ఇవ్వాలని ఎవ్వరికీ అనిపించలేదు. కానీ 12 మందిని మీరు ఆశీర్వదించి పంపిస్తే నాకు ఇక్కడి ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చింది. మన కష్టాలను తీర్చేందుకు ఎవ్వరూ బాధ్యత తీసుకోలేదు. కానీ మీ సోదరుడిగా.. మీతో పాటు పెరిగిన బిడ్డగా సీఎంగా వచ్చాను. పాలమూరు గడ్డ ప్రేమిస్తే ప్రాణం ఇస్తుంది. కానీ మోసగిస్తే పాతాళానికి తొక్కింది.. ఇది కేసీఆర్ విషయంలో జరిగింది. గతంలో కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించి.. సీఎంగా చేస్తే.. మన జిల్లాలో ఎలాంటి ప్రాజెక్టు పూర్తి చేయలేదు. రూ.12 కోట్లు కేటాయించి సంగంబండ రిజర్వాయర్ పూర్తి చేయలేదు. అందుకే ఎవరికో పెద్దరికం ఇవ్వొద్దని.. మన బిడ్డ సీఎంగా ఉండాలని మీరు కోరుకున్నారు. మంత్రి మండలి సహకారంతో.. ఇక్కడ అన్ని ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తున్నాం.. గతంలో జీవో నెంబరు– 69 ద్వారా వచ్చిన నారాయణపేట – కొడంగల్ ప్రాజెక్టును పక్కన పెట్టారు. కానీ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి చేస్తున్నాం. ఇప్పటికీ కొంతమంది అడ్డంకులు పెట్టారు.. కానీ మా మంత్రి వాకిటి శ్రీహరి రైతులతో మాట్లాడి.. ఎకరానికి రూ.20 లక్షల పరిహారంతో 95 శాతం మంది రైతులు భూములు ఇవ్వడానికి ఒప్పుకోవడంతో పనులు ప్రారంభించాం. ఇది నా జీవితంలో చాలా సంతోషకరమైన విషయం. రెండు సంవత్సరాల్లో ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తాం.. ఈ ప్రాజెక్టుకు ఎవరైనా అడ్డుపడితే ఊరుకోం' అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. 'విద్యాభివృద్ధి కూడా ముఖ్యం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌ను రూ. 200 కోట్లతో ఏర్పాటు చేశాం. యెన్నం శ్రీనివాస్ రెడ్డి అడిగిన వెంటనే ట్రిపుల్ ఐటీ కాలేజీ తెచ్చాం.. పాలమూరు విశ్వవిద్యాలయంలో కావాల్సిన కోర్సులన్నీ తెచ్చా.. పాలమూరు జిల్లా విద్యాపరంగా రాష్ట్రానికి మోడల్‌గా ఉండాలి. సన్నబియ్యం, ఫ్రీ కరెంట్, ఫ్రీ బస్సు అన్నీ అమలు చేస్తున్నాం.. ఇది చాలదన్నట్లు మా ఆడబిడ్డలు పెట్రోల్ బంకులు, వెయ్యి బస్సులకు యజమానులు అయ్యారు. అంబానీ, అదానీలకు సమానంగా హై టెక్ సిటీలో మా అక్కలకు స్టాల్స్ వచ్చాయి. మీరు ఒక్కసారి ఆశీర్వదిస్తే ఇవన్నీ సాధ్యమయ్యాయి. అందుకే మాకు అండగా ఉన్న పాలమూరును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. మా మాదిగ సోదరులు వర్గీకరణ కోసం చేయని పోరాటంలేదు.. కానీ సుప్రీంకోర్టు తీర్పు వెంటనే నేను వర్గీకరణ చేసి మాల, మాదిగ పంచాయితీ లేకుండా చేసి చూపించా. బీసీ లెక్క చేసి.. దేశానికి ఆదర్శంగా నిలిచాం. సంక్షోభం దిశలో ఉన్న రాష్ట్రాన్ని సక్కగా చేస్తున్నా. స్థానిక ఎన్నికలపై మాట్లాడుతూ.. కాళ్లల్లో కట్టెలు పెట్టే వారిని సర్పంచులుగా గెలిపిస్తే.. మళ్లీ అడ్డంకులు సృష్టిస్తారు. డిసెంబరు 8, 9వ తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ పెట్టుకుని.. మన తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుదాం. ఇన్ని చేస్తుంటే.. మీరు సర్పంచులుగా వేరే వారిని గెలిపిస్తే.. అభివృద్ధిని అడ్డుకుంటారు. పార్టీలను పదేళ్లు పక్కన పెడదాం.. మన పాలమూరును అభివృద్ధి చేసుకుందాం. ఈ గడ్డ దేశానికి జైపాల్‌రెడ్డి లాంటి నాయకుడిని.. మనకు బూర్గుల రామకృష్ణారావు లాటి తొలి సీఎంను ఇచ్చింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే మమ్మల్ని గెలిపించారో.. ఇప్పుడు సర్పంచులుగా కాంగ్రెస్ నేతలను ఆశీర్వదించి.. మన ప్రభుత్వ అభివృద్ధిని కొనసాగించాలి. మీ అందరి ఆశీర్వాదం తీసుకుని తెలంగాణ రాష్ట్రం మొత్తం తిరుగుతా' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు



# చురుకుగా మేడారాం అభివృద్ధి పనులు

**హైదరాబాద్ :** మేడారం ఆలయ అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుడి చుట్టూరా పచ్చదనం అభివృద్ధి చేయాలని సూచించారు. ఆలయ పనులపై జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ పనులపైన అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఆలయ పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని సూచించారు. మేడారం ఆలయ నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని ఆదేశించారు. గద్దెల సమీపంలో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గద్దెల దగ్గర నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. గద్దెలకు గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి...

**హైదరాబాద్,డిసెంబర్1 :** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బు÷–లలెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో ఛైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్టక్చన్) అంశాన్ని సీఎం హడ్కో ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై హడ్కో ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా ఛైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న భారత్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. మావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్లోబల్ సమ్మిట్‌కు పక్కాగా ఏర్పాట్లు

## అధికారులకు సిఎస్ రామకృష్ణారావు ఆదేశం

**హైదరాబాద్,డిసెంబర్1 :** ఈనెల 8, 9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సబ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సి.ఎం. ఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ సమ్మిట్ లో పాల్గొనే ప్రముఖులకు, దేశ, విదేశీ అతిథులకు ఆహ్వానాలు పంపించడం జరుగుతోందని, ఈ సమ్మిట్ కు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజా భావన్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహిచే అతిపెద్ద సమ్మిట్ లో రాష్ట్రానికి చెందిన అన్నిశాఖలు తమ పురోగతిని షో కేస్ చేయాలన్నారు. ప్రధానంగా ప్లీనరీ, గౌరవ ముఖ్యమంత్రి చే వన్ టు వన్ సమావేశాలు, వివిధ సంస్థలచే ఎం.ఓ.యూ. లనే ప్రధాన అంశాలుంటాయని తెలిపారు. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 13 తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13 న ఉప్పల్ స్టేడియంలో ఫుట్ బాల్ మ్యాచ్ తో ముగుస్తుందని వెల్లడించారు.



# హిల్ట్ పాలసీ పేరుతో వేలకోట్ల కుంభకోణం

## 9 వేల ఎకరాల్లో రియల్‌ఎస్టేట్ వ్యాపారం

## గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన బిజెపి

## ప్రభుత్వ అక్రమాలకు నిరసనగా 7న ధర్నా

**హైదరాబాద్:** హిల్ట్ పాలసీ పేరుతో రూ.వేలకోట్ల కుంభకోణం జరుగుతోందని గవర్నర్‌కు బిజెపి ఫిర్యాదు చేసింది. తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు నేతృత్వంలో పార్టీ ప్రతినిధుల బృందం గవర్నర్‌ను కలిసింది. అక్రమాలు జరగకుండా చూడాలని వినతిపత్రం అందజేసింది. గవర్నర్‌ను కలిసిన వారిలో భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, ఎన్వీ సుభాష్ తదితరులు ఉన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను బహుళ వినియోగ జోన్లుగా మార్చేందుకు ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' (హిల్ట్) పాలసీని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. 'హిల్ట్ పాలసీ ద్వారా అక్రమాలు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 9 వేల ఎకరాలను రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేసేందుకు యత్నిస్తోంది. అప్పటి, ఇప్పటి ధరలు పోల్చి చూస్తే అక్రమాలు తెలుస్తున్నాయి. కోకాపేటలో భూముల ధర ఇటీవల ఎంత పలికిందో మనం చూశాం. ఈ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తోంది. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ డిసెంబర్ 7న ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. జీహెచ్‌ఎంసీ విస్తరణలోనూ అనేక కుట్రలు ఉన్నాయని నేతలు ఆరోపించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయలు అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9292 వేల ఎకరాల భూములను కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది కాబట్టే ఇండస్ట్రియల్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి లబ్ది పొందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టబోతున్నామని ప్రకటించారు. హిల్ట్ పాలసీపై ప్రభుత్వంతో చర్చిస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు వెల్లడించారు. ప్రభుత్వ వైఫల్యాను వ్యతిరేకంగా 7న నిరసన దీక్ష చేపట్టబోతున్నామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు.

# హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం

## గతంలో బిఆర్‌ఎస్ హయాంలో ఇచ్చిన జివో అమలు

## కాలుష్య నియంత్రణకు పరిశ్రమలు తరలిస్తున్నాం: శ్రీధర్ బాబు

**హైదరాబాద్,డిసెంబర్1 :** హిల్ట్ పాలసీపై విపక్షం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. లీజుకు ఇచ్చిన ప్రభుత్వ భూములను కన్వర్షన్ చేసే అవకాశం ఇవ్వలేదని స్పష్టం చేశారు. పట్టాలు ఉండి.. సొంత భూములు ఉన్నవారికే కన్వర్షన్ ఫీజు పెట్టామని తెలిపారు. గత సర్కారే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే జీవో ఇచ్చిందన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో ప్రభుత్వ భూములపై యాజమాన్య హక్కులను పారిశ్రామికవేత్తలకు ఇచ్చే జీవో తీసుకొచ్చారు. ఖాయిలా పడిన పరిశ్రమల భూములను వినియోగంలోకి తెచ్చే ప్రయత్నమే హిల్ట్ పాలసీ. ప్రభుత్వ భూమిపై హక్కును బదిలీ చేస్తున్నామనేది అబద్ధం. హిల్ట్ పాలసీలో ఎస్‌ఆర్‌వో రేటు కంటే ఎక్కువ ఫీజు నిర్ణయించాం అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందులో రైతులకు సంబంధించిన భూములు లేవన్నారు. ఇకపోతే బిఆర్‌ఎస్ తెచ్చిన జీవోనే తాము ముందుకు తీసుకుని వెళుతున్నామని అన్నారు. నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలన్న ఉద్దేశ్యంతోనే నగరంలో బాలానగర్, ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న పరిశ్రమలను ఓఆర్‌ఆర్‌కు ఆవలకి తరలిస్తున్నామని అన్నారు.

# హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ

## గ్లోబల్ సమ్మిట్‌లో ఎంఓయూకు సిద్ధం

**హైదరాబాద్,డిసెంబర్1 :** తెలంగాణలో గ్లోబల్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా వివిధ రంగాలకు చెందిన మూడు వేల మంది ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపారు. గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రత్యేక వేదికను ఫ్యూచర్ సిటీలో రూపొందిస్తున్నారు. సమ్మిట్‌లో భాగంగా మూడు వేల డ్రోన్లతో షోను ఏర్పాటు చేస్తున్నారు హైదరాబాద్‌లో అజయ్ దేవ్‌గన్ ఫిల్మ్ సిటీ రూపొందించనున్నారు. ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అజయ్ దేవ్‌గన్ ఎంఓయూ కుదుర్చుకోనున్నారు. అలాగే హైదరాబాద్ నగరంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ గ్రూప్ ముందుకు వచ్చింది. వెంటారా కన్జర్వేటరీ నిర్మించేందుకు రిలయన్స్ ఆసక్తిగా ఉంది. వెంటారా యానిమల్ రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. వైల్డ్ లైఫ్ కన్జర్వేటరీ, నైట్ సఫారీ ప్రాజెక్ట్ పర్యాటక రంగానికి భారీ ప్రోత్సాహకం అందించనున్నాయి. గ్లోబల్ సమ్మిట్‌కు భారీ స్పందన లభిస్తోంది. సమ్మిట్‌లో కీలక ఒప్పందాల చేసుకునేందుకు పలువురు పెట్టుబడి దారులు ముందుకు వస్తున్నారు. ఫుడ్‌లింక్ భారీ ఇన్వెస్ట్‌మెంట్ చేయబోతోంది. రూ. 3,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఫ్యూచర్ సిటీలో మూడు లగ్జరీ హోటల్స్ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రకటించనుంది.

# విద్యుత్‌లో రూ.50వేల కోట్ల స్కామ్‌కు తెర

## కొత్త డిస్కమ్..థర్మల్ ప్లాంట్‌ల నిర్మాణంలో కమిషన్లు

## ఎన్టీపిసి తక్కువ రేట్లకే విద్యుత్ ఇస్తామంటే తీసుకోరా

## మీడియా సమావేశంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,డిసెంబర్1 :** విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఇప్పటికే ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉండగా కొత్త డిస్కమ్ ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ డైరెక్షన్‌లోనే రేవంత్ యాక్షన్ చేస్తున్నారని ఆరోపించారు. కమిషన్లను దండుకునేందుకే ఇలాంటి స్కామ్‌లకు తెరదీశారు. ఇలా థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ రూ.50వేల కోట్ల స్కాంకు తెరలేపిందని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. థర్మల్ విద్యుత్‌ను తగ్గిస్తామన్న ప్రభుత్వం.. కొత్త ఎ÷-లాంట్లు ఎందుకు నిర్మిస్తోందని ప్రశ్నించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అధికారులను అవమానించిన కుమార్ రాజాను వెంటనే తరిమికొట్టాలని హెచ్చరించారు.అండర్ గ్రౌండ్ కేబుల్స్, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ స్టోరేజీ కరెంట్ సహా ఇంటర్‌స్టేట్ స్కామ్‌నూ త్వరలోనే ఆధారాలతో సహా బయటపెడతాం అని తెలిపారు. రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రంలో రూ.50 వేల కోట్ల స్కాంను బయటపెట్టినందుకే తనను టార్గెట్ చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. థర్మల్ విద్యుత్ ను తగ్గిస్తామని చెప్పి కొత్త ప్లాంటు ఎందుకు కడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కమిషన్ల కోసమే కొత్త థర్మల్ ప్లాంట్ నిర్మిస్తున్నారని ఆరోపించారు. రూ.10,800 కోట్లతో జెన్కో డీపీఆర్ ఇచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎన్టీపీసీ వాళ్లు రూ. 4.12 పైసలకు యూనిట్ ఇస్తామంటే ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు .ఎన్టీపీసీ 2400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రావట్లేదని ప్రశ్నించారు. రామగుండం కొత్త థర్మల్ ప్రాంట్ తో రోజూ ప్రజలపై రూ. 9 కోట్ల భారం పడుతుందని చెప్పారు. 25 ఏండ్లకు కొత్త ప్లాంట్ తో ప్రజలపై రూ. 82 వేల కోట్ల భారం పడుతుందన్నారు. తక్కువ ధరకు వచ్చే విద్యుత్ ను ఎందుకు వద్దంటున్నారని ప్రశ్నించారు. రూ.82 వేల కోట్ల భారం ప్రజలెందుకు భరించాలన్నారు హరీశ్. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే కరెంట్ లో ఈ దుస్థితి వచ్చిందన్నారు. విద్యుత్ శాఖలో తెలంగాణ ప్రాంత అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. కమిషన్ల కోసమే కొత్త విద్యుత్ ఎ÷-లాంట్లు నిర్మిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఎన్టీపీసీ.. రూ.4.12పైసల్లకు యూనిట్ విద్యుత్ ఇస్తామంటే తీసుకోవడానికి కాంగ్రెస్ సర్కార్ ఎందుకు



ముందుకు రావట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్టీపీసీ 2,400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రాలేదు? అని నిలదీశారు హరీశ్‌రావు. ఎన్టీపీసీ ఇచ్చే తక్కువ ధర కరెంటును కాదని.. సొంతంగా విద్యుత్ ప్లాంట్లు ఎందుకు ఏర్పాటు చేస్తామని అంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే విద్యుత్ రంగంలో ఈ దుస్థితి నెలకొందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖను తెలంగాణ ప్రభుత్వం నడుపుతుందా..? లేదా ఏపీ ప్రభుత్వం నడుపుతుందా? అని ఎద్దేవా చేశారు. విద్యుత్ శాఖలో తిష్టవేసుకుని కూర్చున్న ఆంధ్ర ప్రాంత అధికారులను వెంటనే సాగనంపాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్పంచ్ ఎన్నికలను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. ఓటర్లను సీఎం పరోక్షంగా ప్రభావితం చేస్తుంటే.. ఎన్నికల సంఘం ఏం చేస్తోందని ప్రశ్నించారు. గ్రామాల్లో ఎన్నికలు జరుగుతుంటే.. పట్టణాల్లో సీఎం తిరుగుతానంటే ఎలా అని నిలదీశారు హరీశ్‌రావు.

# రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యత

## ఆత్మహత్య కాదది.... ప్రభుత్వ హత్యే

## ఎక్స్ వేదికగా హరీష్ రావు ఆరోపణ

ఖమ్మం జిల్లాలో రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వానిదే బాధ్యతని సిద్దిపేట బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఈ ఘటనపై స్పందించిన అయన రైతు వీరన్న ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రైతుది ఆత్మహత్య కాదని.. ప్రభుత్వ హత్యే అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.కౌలు రైతుల రైతు భరోసాకు సంబంధించి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. కౌలు రైతుల బతుకులకు భరోసా లేకుండా చేస్తోందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు. 'కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి, నేడు వారి బతుకులకు భరోసా లేకుండా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య అత్యంత బాధాకరం. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నా అని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు నిదర్శనం. వీరన్నది ఆత్మహత్య కాదు, ప్రభుత్వం చేసిన హత్యనే. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని ఫలితంగా బతుకులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ. 15,000 రైతుభరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేయడం దుర్మార్గం. పండించిన పంటను కొనే దిక్కులేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రైతులు బలవుతున్నారు.సెల్ఫీ వీడియోలో వీరన్న చెప్పిన మాటలకైనా ఈ ప్రభుత్వానికి చలనం వస్తుందా? ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు? మీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారు? రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటనలో కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులెవరూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి విన్నవిస్తున్నాం. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాటం చేద్దాం.. మీకు అండగా బీఆర్‌ఎస్ పార్టీ ఉంటుంది. వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమే.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయి... ఎవరూ అధైర్యపడకండి అంటూ మాజీ మంత్రి హరీష్ రావు ట్వీట్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్దపీట

## సురక్షిత ప్రయాణానికి ఉద్దేశించిన 'టీ-సేఫ్' వ్యవస్థ

## దేశంలోనే ఒక విప్లవాత్మక ముందడుగు : డిజిపి

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రతకు, ముఖ్యంగా శ్రామిక మహిళల సురక్షిత ప్రయాణానికి ఉద్దేశించిన 'టీ-సేఫ్' వ్యవస్థ దేశంలోనే ఒక విప్లవాత్మక ముందడుగు అని తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి పేర్కొన్నారు. చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో ఇటీవల జరిగిన డీజీపీల కాన్ఫరెన్స్‌లో 'టీ-సేఫ్ మహిళల కోసం సురక్షిత ప్రయాణం' అనే అంశంపై ప్రజెంటేషన్ ఇచ్చి, ఈ సాంకేతిక పరిజ్ఞానం యొక్క విశిష్టతను వివరించారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2022 ప్రకారం, భారతదేశంలో అత్యధికంగా శ్రామిక మహిళల శాతం తెలంగాణలోనే ఉన్న నేపథ్యంలో, రాష్ట్రంలో మహిళల ప్రయాణాన్ని అత్యంత సురక్షితం చేయాలనే లక్ష్యంతో 2024లో 'టీ-సేఫ్' యాప్‌ను ప్రారంభించినట్లు డిజిపి వెల్లడించారు. ఇప్పటివరకు మహిళా భద్రత కోసం ఉన్న సౌకర్యాలు కేవలం అత్యవసర ప్రతిస్పందన కోసం మాత్రమే పనిచేస్తుండగా, 'టీ-సేఫ్' మాత్రం ప్రయాణం మొదలైనప్పటి నుంచే పర్యవేక్షణ ప్రారంభిస్తుంది. ఈ విధంగా, ఇది కేవలం 'ప్రతిస్పందించే విధానానికి బదులుగా, 'ముందస్తు నివారణ' విధానంలో పనిచేయడం దీని ప్రధాన ప్రత్యేకత అని ఆయన పేర్కొన్నారు. 'ట్రావెల్-సేఫ్' లేదా 'టీ-సేఫ్' యొక్క ముఖ్య లక్షణాలలో ఒకటి దీనికి స్మార్ట్ ఫోన్ అవసరం లేకపోవడం. ఇందులో ఆటోమేటెడ్ రైడ్ ట్రాకింగ్ ఫీచర్ అందుబాటులో ఉంది. ఇది రూట్ డివియేషన్స్ చేరుకోవాల్సిన అంచనా సమయం ఆలస్యం, వెరిఫికేషన్ కాల్‌కు సమాధానం ఇవ్వకపోవడం, ప్రయాణం ఎక్కువ సమయం తీసుకోవడం, తప్పు పాస్‌కోడ్‌ను నొక్కడం వంటి 42 రకాల డివియేషన్స్ గుర్తించగలదు. ఈ ఫీచర్ మొదలైనప్పుడు సమీపంలోని వ్యాన్లు లేదా పోలీస్ పెట్రోల్ మోటార్‌సైకిళ్లు తక్షణమే బాధితురాలి ప్రదేశానికి చేరుకుంటాయని ఆయన తెలిపారు. ఈ సదుపాయానికి మహిళల నుంచి 5 కు గాను 4.7 రేటింగ్ లభించిందని ,ఈ విషయంలో ఇప్పటికే 350కి పైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని డిజిపి తెలియజేశారు. భవిష్యత్తులో రాష్ట్రంలోని ఉబర్, ఓలా, రాపిడో , మేరు, అభిబస్, వంటి అన్ని క్యాబ్ అగ్రిగేటర్‌లతో టీ-సేఫ్‌ను సమగ్రపరచాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా, కృత్రిమ మేధ ఉపయోగించి మహిళా భద్రతకు బలహీన ప్రాంతాలను గుర్తించిన తర్వాత ఆటోమేటెడ్ సేఫ్టీ చెక్ కాల్స్‌ను ప్రారంభించాలని యోచిస్తున్నారు. ఏదైనా ప్రమాదాన్ని గుర్తించడానికి, మహిళకు ప్రమాదం ఉన్నట్లు సంకేతాలను అందించే వాయిస్ రికగ్నిషన్‌ను కూడా ంఎ ద్వారా అమలు చేయాలని ప్రతిపాదించారు. ప్రమాదాలను గుర్తించడానికి ఎప్పటికప్పుడు డ్రోన్ మరియు సీసీటీవీ ఫుటేజీలను తనిఖీ మరియు విశ్లేషణ చేయబడుతుందని ఆయన వివరించారు.

# ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో వసూళ్లు

## ఎపికి చెందిన శ్రీను తదితరుల ముఠా అరెస్ట్

**వరంగల్,డిసెంబర్1 :** ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఘరానా ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడితో పాటు అతడికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు వెల్లడించారు. అరెస్టయిన నిందితుల నుంచి పోలీసులు ఐదు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి మంగళ శ్రీను అలియాస్ వాసు(45)ని సత్యసాయి పుట్టపర్తి జిల్లా వేలమద్ది గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. మిగతావారు కర్ణాటకకు చెందినవారిగా గుర్తించారు. ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వెల్లడించారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్.. ప్రభుత్వ శాఖల్లోని ఉన్నత పదవులో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులతో పాటు పదవీ విరమణకు దగ్గరలో ఉన్న ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని వారికి ఏసీబీ డీఎస్పీనంటూ ఫోన్ చేసేవాడు. మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదైంది. ఈ కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది అని బెదిరించి సులభంగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఏసీబీ డీఎస్పీనంటూ బెదిరించి సుమారు రూ.9.96 లక్షలు వివిధ మార్గాల్లో దోచుకున్నాడు. దీంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతోనే 2002లో ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలు మొదలుపెట్టిన శ్రీనివాస్.. ఆ తర్వాత నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతంలో జరిగిన పలు చోరీ కేసుల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యుల్ని టార్గెట్‌గా చేసుకొని వారిని బెదిరించి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడ్డాడు. సుమారు 50 కేసుల్లో నిందితుడిగా ఉండటంతో పోలీసులు అతడిని గుర్తించి అరెస్టు చేసి జైలుకు తరలించారు. అయినా తన వ్యవహార శైలిని మార్చుకోని శ్రీనివాస్.. జైలు నుంచి విడుదలయ్యాక కర్ణాటకలోని బెంగుళూరు, ఏపీలోని రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ కేసుల్లో అరెస్టయి మరోసారి జైలుకెళ్లాడు. మళ్లీ విడుదలై సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంతో నకిలీ ఏసీబీ డీఎస్పీగా అవతారమెత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరించి సుమారు రూ.50 లక్షలకు పైగా దోపిడీ చేశాడు.

# మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు

**హైదరాబాద్,డిసెంబర్1 :** తెలంగాణలోని మహిళా సంఘాల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊతమిచ్చింది. మహిళా సంఘాలకు మరో 448 అద్దె బస్సులు కేటాయించింది. ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అ÷-దదెకు ఇప్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మొదటి విడతలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లోని 150 మహిళా సంఘాలకు 150 బస్సులను కొనుగోలు చేసింది.

# సమస్యలపై చర్చకు ఎప్పుడూ సిద్ధమే

మొదటి పేజీ తరువాయి

చెప్పారు. 'సమావేశాలు సజావుగా ముందుకు సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలి. సభా సమయాల్లో డ్రామాలు వద్దు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి. దేశ ప్రగతి కోసం పార్లమెంటులో మంచి చర్చలు కొనసాగాలి. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకెళు_న్నాం. పరాజయం కూడా ఒప్పుకునే మనసు విపక్షానికి లేదు. మేము మాత్రం విపక్షాలను కలుపుకొని ముందుకెళ్తాం. దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా మాతో కలిసి రావాలి. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి' అని ప్రధాని పేర్కొన్నారు. బిహార్ ఓటమి నుంచి ఇంకా బయటకు రాలేదంటూ ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటించారు. ఓటమి బాధ నుంచి బయటకు రావాలంటూ ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు ఆయన సూచించారు. మీ బాధ్యతను మీరు నిర్వర్తించండంటూ ఆయా పార్టీలకు ప్రధాని హితవు పలికారు. పార్లమెంటులో బలమైన అంశాలతోపాటు ప్రశ్నలు లేవనెత్తండంటూ వారికి కీలక సూచన చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం అంటే ఈ రోజు నుంచి ప్రారంభమమ్యాయి. తమ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలన్నారు. చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి అని వివరించారు. అన్ని అంశాలపై సానుకూల చర్చలు జరుగుతాయని తాను ఆశిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. దేశ ప్రగతి కోసం మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలని చట్టసభ సభ్యులను విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి. కొత్త ఎంపీలకు స్ఫూర్తి కలిగించేలా మన ప్రవర్తన ఉండాలి. నినాదాలు చేస్తూ సభా కార్యక్రమాలకు అడ్డుతగలవద్దని కోరుతున్నాను. విపక్షాలు ఓటమి నిరాశను అధిగమించాలి. అవి తమ బాధ్యతను నిర్వర్తించాలి. బలమైన అంశాలను లేవనెత్తాలి అని మోదీ సూచించారు. గత పదేళ్లుగా ప్రతిపక్షాలు ఆడుతున్న ఆట దేశ ప్రజలకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. వారు తమ వ్యూహాన్ని మార్చుకోవాలి. వారికి కొన్ని టిప్స్ ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను అని ప్రధాని విపక్షాలకు చురకలంటించారు. జీఎస్టీ సంస్కరణల తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని మోదీ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమేనని వెల్లడించారు. వికసిత్ భారత్ లక్ష్యం సాధించేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈసారి పార్లమెంట్ సెషన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఈ సమావేశాలు ప్రారంభంకాగా, ఇవి ఈనెల 19వ తేదీ వరకు కొనసాగుతాయి. సెలవు రోజులు మినహా మొత్తం 15 రోజులపాటు ఈ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు ఆమోదం పొందనున్నాయి. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షాలను కేంద్రం కోరింది. ఆదివారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీ అనంతరం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. పార్లమెంట్ సజావుగా సాగేందుకు సహకరించాలని, ఆటంకాలు సృష్టించ వద్దని విపక్షాలను కోరామన్నారు. దాదాపు గంటన్నర పాటు ఈ అఖిలపక్ష భేటీ జరిగింది. ఈ భేటీలో విపక్షాల డిమాండ్లు విన్నారేగానీ ఏమాత్రం స్పందించలేదని కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఉపనేత గౌరవ్ గొగోయ్ మండిపడ్డారు. అఖిల పక్ష సమావేశానికి కేంద్ర మంత్రులు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అర్జున్‌రామ్ మేఘవాల్, ఎల్.మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టీడీపీ), మిథున్‌రెడ్డి (వైసీపీ), సురేశ్‌రెడ్డి (బీఆర్ఎస్), బాలశౌరి (జనసేన) సహా 36 పార్టీల నుంచి దాదాపు 50మంది నేతలు పాల్గొన్నారు. కృష్ణా జలాల వినియోగం, కేటాయింపులపై పార్లమెంట్‌లో చర్చించాలని టీడీపీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల అంశాన్ని పరిష్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్ తెలిపారు.



## విపక్షాల ఆందోళన.. వాయిదాల పర్వం

### మొదలైన తొలిరోజు పార్లమెంట్ సమావేశం

**న్యూఢిల్లీ :** లోక్‌సభ సమావేశాలు వాయిదాల పర్వంతో మొదలయ్యాయి. శీతాకాల సమావేశాల తొలిరోజే వాయిదా పడింది. సోమవారం ఉదయం 12.00 గంటలకు మళ్లీ ప్రారంభమైన సభలో విపక్ష సభ్యులు.. తమ పట్టు వీడలేదు. సర్, ఢిల్లీ బాంబు పేలుళ్లు, ఢిల్లీలో కాలుష్యం తదితర అంశాలపై చర్చ జరగాల్సిందేనంటూ వారంతా పట్టు పట్టారు. దీంతో మధ్యాహ్నం 2.00 గంటల వరకు సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఉదయం 11.00 గంటలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలు ప్రారంభం కావడంతో.. రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రసగించారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు జరుగుతుందంటూ స్పీకర్ ప్రకటించారు. కానీ ముందుగా తాము ప్రతిపాదించిన సమస్యలపై చర్చ జరగాలంటూ విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అన్ని అంశాలపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నమని స్పీకర్ ఓం బిర్లా విపక్షాలకు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రశ్నోత్తరాలకు సహకరించాలంటూ విపక్షాలకు ఆయన స్పష్టం చేశారు. కానీ విపక్ష సభ్యులు మాత్రం ముందుగా తాము ప్రతిపాదించిన అంశాలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దీంతో విపక్ష ఎంపీల తీరుతో స్పీకర్ ఓం బిర్లా తీవ్ర అసహనం చెందారు. ఈ సభను మధ్యాహ్నం 12.00 గంటకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమయంలో సైతం విపక్ష ఎంపీ తీరు అదే విధంగా ఉండడంతో.. తిరిగి సభను మధ్యాహ్నం 2.00 గంటలకు మరోసారి స్పీకర్ వాయిదా వేశారు.

మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బాధ నుంచి ప్రతిపక్షాలు బయటకు రాలేదంటూ ప్రధాని మోదీ చేసి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. పార్లమెంట్‌లో ప్రజాసమస్యలు లేవనెత్తడం డ్రామా కాదని ఆమె పేర్కొన్నారు. విమర్శకుల నోరు మూయిస్తున్నారంటూ కేంద్రంపై ప్రియాంకాగాంధీ మండిపడ్డారు.

# 11 ఏళ్లుగా ప్రభుత్వం అణచివేత ధోరణి

**గత సమావేశాల్లో హడావిడిగా 12 బిల్‌లు ఆమోదం**

**ప్రధాని వ్యాఖ్యలపై మండిపడ్డ విపక్షనేత ఖర్గే**

**ధన్‌కడ్‌కు ఉచిత వీడ్కోలు దక్కలేదని రాజ్యసభలో ప్రస్తావన**

**ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**



**న్యూఢిల్లీ :** పార్లమెంటరీ మర్యాదలను, పార్లమెంటరీ వ్యవస్థను గత 11 ఏళ్లుగా ప్రభుత్వం అణిచివేస్తూనే ఉందని రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. గత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు హడావిడిగా ఆమోదించారని, కొన్ని బిల్లులు కేవలం 15 నిమిషాల్లో ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించారని గుర్తుచేశారు. జీఎస్టీ, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, రైతు వ్యతిరేక చట్టాలు పార్లమెంటు ద్వారా ప్రభుత్వం బుల్డోజింగ్ చేసిన బిల్లులని ఆక్షేపణ తెలిపారు. పరాజయాన్ని అంగీకరించే మనసు ప్రతిపక్షాలకు లేదని, వాళ్లు వ్యూహం మార్చుకుంటే కొన్ని 'టిప్స్' ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని, సభా సమయాల్లో మాత్రం డ్రామాలు వద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. శీతాకాల సమావేశాల తొలి రోజే పార్లమెంటు ముందున్న కీలక అంశాల గురించి మోదీ ప్రస్తావించే బదులు నాటకీయ ప్రసంగం సాగించారని ఖర్గే తప్పుపట్టారు. 11 ఏళ్లుగా పార్లమెంటరీ మర్యాదలు, వ్యవస్థను ప్రభుత్వం అణిచివేస్తోం దన్నదే అసలు నిజమని అన్నారు. మణిపూర్ వంటి కీలక అంశాలపై విపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేంతవరకూ ప్రభుత్వం మౌనంగానే ఉండిపోయిందని, ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ పక్రియలో ఒత్తిడికి గురై బీఎల్ఓలు చనిపోతే ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపులేదని విమర్శించారు. 'ఓటు చోరీ' వంటి కీలకాంశాలను విపక్షం లేవనెత్తుతూనే ఉంటుందని, ప్రభుత్వం డ్రామాలు కట్టిపెట్టి పార్లమెంటులో ప్రజాసమస్యలపై చర్చకు ముందుకురావాలని సూచించారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానత్వం, దేశ విలువైన వనరుల లూటీ వంటివి నిజమైన ప్రజాసమస్యలనీ, అయితే అధికారంలో ఉన్న వారు అధికార దురహంకారంతో డ్రామాలాడుతున్నారని ఖర్గే విమర్శించారు. బిహార్ ఓటమి నుంచి వాళ్లు బయటకు రావడం లేదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడుతూ, ప్రతికూల ధోరణి రాజకీయాల్లో పనికొస్తుందే కానీ జాతి నిర్మాణానికి సానుకూల ఆలోచనా దృక్పథం అవసరమని, ప్రతికూలతా ఆలోచలను ప్రభుత్వం పక్కనపెట్టి జాతినిర్మాణంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ ఇవాళ రాజ్యసభ చైర్మన్‌గా తొలిసారి బాధ్యతలు నిర్వర్తించారు. చైర్మన్ చైర్ లో ఆయన కూర్చున్న సమయంలో ఖర్గే మాట్లాడారు. రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన ఆయన తన ప్రసంగంలో మాజీ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ అంశాన్ని ప్రస్తావించారు. అనారోగ్య కారణాల వల్ల రాజ్యసభ మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ తన పదవికి అకస్మాత్తుగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ అంశాన్ని సోమవారం రాజ్యసభ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గే లేవనెత్తారు. జగదీప్ ధన్‌కర్‌కు సరైన రీతిలో వీడ్కోలు దక్కలేదని, దీని పట్ల బాధగా ఉందని ఖర్గే అన్నారు. ధన్‌కర్ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఖర్గే ఆరోపణలకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కౌంటర్ ఇచ్చారు. ధన్‌కర్ రాజీనామా ఓ పవిత్ర సందర్భమన్నారు. గతంలో ధన్‌కర్ పట్ల విపక్షాలు అనుచిత రీతిలో ప్రవర్తించినట్లు రిజిజు పేర్కొన్నారు. ప్రతిపక్ష నేత ఈ సమయంలో ఎందుకు ఆ అంశాన్ని ప్రస్తావించారని అడిగారు. మాజీ ఉపరాష్ట్రపతిని తమ భాషతో అవమానించారన్నారు. ధన్‌కర్‌ను తొలగించేందుకు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆయన గుర్తు చేశారు. ఆ విషయాన్ని తామేమీ మరిచిపోమని రిజిజు అన్నారు. ధన్‌కర్ రాజీనామా గురించి మాట్లాడవద్దు అని, చైర్ హుందాతనాన్ని ఎంతగా దిగజార్చారో తెలుసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రతి ఒక్కర్నీ గౌరవించాలని, ఇది చాలా దురదృష్టకరమన్నారు.

## డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు చేయండి

### సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ

**న్యూఢిల్లీ :** డిజిటల్ అరెస్ట్‌లపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సీరియస్ అయింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తు ప్రారంభించాలని సీబీఐకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దర్యాప్తునకు సీబీఐ ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బగ్చి నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును సుమోటోగా తీసుకుని విచారించింది. విచారణ సందర్భంగా సీబీఐకి ఆదేశాలు జారీ చేసింది. దేశంలో డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు విపరీతంగా పెరిగిపోతున్నాయి. కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రభుత్వ అధికారులమంటూ జనాలను భయపెట్టి డబ్బులు దోచేస్తున్నారు. 2025లో డిజిటల్ అరెస్ట్ కేసుల సంఖ్య బాగా పెరిగిపోయింది. పెద్ద పెద్ద చదువులు చదివిన వాళ్లు, సెలెబ్రిటీలు సైతం డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల బారిన పడుతున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లపై దృష్టి సారించింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలకు అల్పడుతున్న అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టురట్టయింది. డిజిటల్ అరెస్ట్ పేరుతో జనాలను మోసం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీబీఐ, ఈడీ అధికారులమంటూ కేటుగాళ్లు 48 లక్షల రూపాయలు కాజేశారు. పోలీసులు నిందితుల నుండి 32 లక్షల రూపాయల నగదు 25 ఏటీఎమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

## కేరళ సీఎం పినరయ్ విజయన్‌కు ఈడీ నోటీసులు



**తిరువనంతపురం :** కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాకిచ్చింది. రూ.2,000 కోట్ల మసాలా బాండ్ కేసులో నోటీసులు జారీ చేసింది. సీఎం తోపాటూ ఆయన పర్సనల్ సెక్రటరీ, ఆర్థికశాఖ మాజీ మంత్రి థామస్ ఐజాక్‌కు సోమవారం షోకాజ్ నోటీసులు పంపింది. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ చేసింది. రూ.466 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఈ నోటీజులు జారీ చేసినట్లు తెలిసింది. రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.50 వేల కోట్లను సేకరించే ప్రణాళికలో భాగంగా పినరయి విజయన్ ప్రభుత్వం ఈ బాండ్లను తీసుకువచ్చింది. అయితే ఈ నిధులను అక్రమంగా మళ్లించారని, ఫెమా చట్టాన్ని ఉల్లంఘించారని ఈడీ ఆరోపిస్తోంది. దానిలో భాగంగా ఈ జనవరిలో థామస్‌కు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసింది. ప్రస్తుతం ఇచ్చిన షోకాజ్ నోటీసులు రూ.468 కోట్ల లావాదేవీలకు సంబంధించినవని అధికారులు వెల్లడించారు. ఈ నోటీసుల కింద సీఎం వ్యక్తిగతంగా దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాల్సిన అవసరం లేదు. 2019లో మసాలా బాండ్ జారీలో విదేశీ మారకపు నిర్వహణ చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఈ నోటీసులు జారీ అయ్యాయి. 2019లో కేరళ రాష్ట్రం మసాలా బాండ్లను జారీచేసింది. ఆ తరహా బాండ్లను జారీ చేసిన తొలి రాష్ట్రం కేరళనే. భారత సంస్థలు విదేశాల్లో స్థానిక కరెన్సీలో కాకుండా భారత కరెన్సీలో వీటిని జారీ చేశాయి. దేశీయంగా వృద్ధికి దోహదపడేలా విదేశీ ఇన్వెస్టర్ల నుంచి నిధులు సేకరించడం, రూపాయి అంతర్జాతీయాకరణ వీటి ఉద్దేశం. ఈ బాండ్ల ద్వారా కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ రూ.2వేల కోట్లమేర సమీకరించింది. తర్వాత అవి లండన్ ఎక్స్ఛేంజీకి ఎంట్రీ ఇవ్వడం ద్వారా ఆ మొత్తం విలువ రూ.2,150 కోట్లకు పెరిగింది.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ

### యూపిలో ఒత్తిడికి లోనైన టీచర్ ఆత్మహత్య



**లక్నో :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో పని ఒత్తిడి కారణంగా బూత్ స్థాయి అధికారులు ఆత్మహత్య చేసుకుంటున్న ఘటనలు కలవరపెడుతున్నారు. తాజాగా ఉత్తరప్రదేశ్ లోని బరేలీ జిల్లాలో బీఎల్ఓ బాధ్యతల్లో ఉన్న 46 ఏళ్ల ప్రభుత్వ టీచర్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆయనను మొరాదాబాద్‌లోని భగత్‌పూర్ తాండా విలేజ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో అసిస్టెంట్ టీచర్ సర్వేశ్ సింగ్‌గా గుర్తించారు. ఎస్ఐఆర్ పక్రియకు సంబంధించిన పనులతో తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యాయని, తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంలో విఫలమయ్యానని సింగ్ రికార్డు చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆత్మహత్య చేసుకుంటున్నందుకు క్షమించాలని కుటుంబసభ్యులను ఆ వీడియోలో కోరారు. ఆయనకు భార్య బబ్లీ, నలుగురు కుమార్తెలు ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం, బహెరి గ్రామంలోని తన నివాసంలో సింగ్ ఉరేసుకున్నారు. తెల్లవారుజామున 4 గంటలకు ఆయన భార్య ముందుగా ఈ విషయాన్ని గుర్తించారు. తనకిచ్చిన పని పూర్తి చేసేందుకు తగిన సమయం లేకపోయిందని, పని ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయిందని పేర్కొంటూ సింగ్ రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పంపినట్టు ఠాకూర్‌ద్వారా సర్కిల్ ఆఫీసర్ ఆశిష్ ప్రతాప్ సింగ్ తెలిపారు. ఎస్ఐఆర్ పక్రియ హడావిడిగా చేపట్టడం వల్ల బీఎల్‌ఓలు తీవ్ర ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటూ కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం, భారత ఎన్నికల కమిషన్‌పై విపక్షాలు విరుచుకుపడుతున్నాయి. దీనిపై సోమవారంనాడు మొదలైన పార్లమెంటు సమావేశల్లో చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నాయి. ముఖ్యంగా బీఎల్‌ఓల ఆత్మహత్యలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఎస్ఐఆర్‌పై ఎలాంటి వదంతులు సృష్టించవద్దని, బీఎల్‌ఓలను బెదిరించవద్దని టీఎంసీకి సుప్రీంకోర్టు సూచించింది.

## దోపిడీకి పాల్పడుతున్న నిషేధిత సంస్థ సభ్యులు

### ముగ్గరుని అరెస్ట్ చేసిన భద్రతా బలగాలు

**ఇంఫాల్ :** దోపిడీలకు పాల్పడుతున్న వివిధ నిషేధ సంస్థలకు చెందిన ముగ్గురు సభ్యులు సహా ఏడుగురిని భద్రతా దళాలు అరెస్టు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కామ్జోంగ్ జిల్లాలోని ÷కో అవుట్‌పోస్ట్‌లో నిర్వహించిన సాధారణ తనిఖీల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. వారి నుండి లెక్కచూపని రూ.57లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ నలుగురు ఉగ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నారని అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్ (పిఆర్ఇపిఎకె)కి చెందిన ఒక సభ్యుడిని ఆదివారం ఇంఫాల్ వెస్ట్ జిల్లాలోని ఖగేంపల్లిలో అతని నివాసం నుండి అరెస్ట్ చేశారని అన్నారు. అతను వైద్యులు, ఆస్పత్రులు, స్కూల్ వ్యాన్ అసోసియేషన్‌లు, పాఠశాలలు, బేకరీ దుకాణాలు, జిమ్‌లపై దోపిడీకి పాల్పడ్డాడని తెలిపారు. నిషేధిత పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఇద్దరు క్రియాశీల సభ్యులను ఇంఫాల్ తూర్పు జిల్లాలోని కాంగ్లా స్గి÷ మరియు తౌబాల్ జిల్లాలోని ఇంగౌరోక్ నుండి అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

## శ్రీలంకపై విరుచుకుపడ్డ దిత్వా తుఫాన్

### ఇప్పటికే 334 మంది మృతి...మరో 370మంది గల్లంతు

**కొలంబో :** దిత్వా తుపాను శ్రీలంకపై విరుచుకుపడింది. తుపాను ప్రభావంతో ఇప్పటివరకు సుమారు 334మంది మరణించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. మరో 370మంది గల్లంతయ్యారని అన్నారు. బదుల్లా, నువారా, ఎలియా మరియు మటలే జిల్లాల్లో ఆదివారం అధిక సంఖ్యలో మరణాలు నమోదయ్యాయని అన్నారు. కొండచరియలు విరిగిపడటంతో పలువురు శిథిలాల కింద చిక్కుకుపోయారని అన్నారు. సుమారు 11లక్షలకు పైగా ప్రజలు తుపానుతో తీవ్రంగా ప్రభావితమయ్యారని, సుమారు 2 లక్షలమంది నిరాశ్రయులయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. దిత్వా తుఫాను కారణంగా శ్రీలంకలోని అనేక జిల్లాల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయని, పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నిషేధిత జోన్‌లో చిక్కుకున్న ప్రయాణికులను తరలించేందుకు తమ హెలికాప్టర్లు శ్రీలంక అధికారులతో కలిసి హైబ్రిడ్ రెస్క్యూ మిషన్ చేపట్టాయని భారత వైమానిక దళం తెలిపింది. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకె తెలిపారు.

# పెన్షన్ల పంపిణీ ఏపీలోనే ఎక్కువ

మొదటి పేజీ తరువాయి

కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని చెప్పారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ.1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం అని వివరించారు. మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట అమలు చేసి చూపుతున్నాం అన్నారు. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం. కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం అని పునరుద్ఘాటించారు. అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని



అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం

అధికారంలో ఉండాలని అంటుంటారని చంద్రబాబు తెలిపారు. తమ ప్రభుత్వంలో పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వందమందిలో పదమూడు మందికి పెన్షన్లు ఇస్తున్నామని.. వారిలో 59శాతం మంది మహిళలే ఉన్నారని వివరించారు. తమ ప్రభుత్వానికి కష్టాలు, అప్పులు ఉన్నాయని, ఆదాయం లేదని.. అయినా ఒకేసారి రూ.4వేలకు పింఛన్లు పెంచామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం ముక్కుతూ, మూలుగుతూ రూ. 250ల చొప్పున పెంచిందని విమర్శించారు. జనాభాను పెంచాల్సిన అవసరం ఉందని.. లేకపోతే మిషన్లతో పనిచేయించాల్సి ఉంటుందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

గత వైసీపీ ప్రభుత్వం రైతులకు రూ.1650 కోట్లు బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. ఆ బకాయిలను తీర్చడమే కాదని, ఇప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా నాలుగు గంటల్లో పైసలు ఇస్తున్నామని వివరించారు. 25 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు పథకాన్ని వినియోగించుకున్నారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు రూ.550 కోట్లు ఉచిత బస్సు పథకానికి ఖర్చు చేశామని వెల్లడించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ఇదిలావుంటే ఏలూరు కలెక్టర్ పనితీరుపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వయంగా తానే గ్రామసభ నిర్వహిస్తున్నానని చెప్పుకొచ్చారు. ప్రజాసమస్యలపై సిబ్బంది కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని కలెక్టర్ వెట్రి సెల్వినీ సీఎం ప్రశ్నించారు. ఒక గ్రామంలో ఎన్ని టాయిలెట్స్, ఎన్ని ఇళ్లు ఉన్నాయనే కనీస అవగాహన లేకుండా గ్రామసభకు ఎలా వచ్చారని ఫైర్ అయ్యారు. తమ ప్రభుత్వం మొక్కుబడిగా గ్రామసభలు నిర్వహించడం లేదని మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల ఆదాయం పెరిగే విధంగా అధికారులు ఆలోచించాలని సూచించారు. అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సిఎంకు పలువురు స్వాగతం పలికారు.

## తాళ్లవలస డయేరియాపై సీఎం ఆరా

**అమరావతి :** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం తాళ్లవలసలో డయేరియా కేసుల నమోదుపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. వృద్ధుడి మరణానికి కిడ్నీ సమస్య, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూరే కారణమని వైద్యారోగ్యశాఖ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. తాళ్లవలసలో గత రెండు రోజులుగా సుమారు 8 మంది అతిసారం బారిన పడినట్లు వార్తలు వచ్చాయి. టెక్కలి జిల్లా అతిసార లక్షణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మార్పు చిన్నారావు (65) ఆదివారం సాయంత్రం మృతి చెందడంతో గ్రామస్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో సీఎం అక్కడి పరిస్థితులపై గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలో బావి ద్వారా ఐదు కుళాయిలకు నీటి సరఫరా అవుతోందని అధికారులు తెలిపారు. మరో రెండు చేతి పంపుల ద్వారా నీరు సరఫరా అవుతోందన్నారు. గ్రామంలో నీటిని పరీక్షించగా.. కలుషితం కాదు.. సురక్షితమేనని తెలిసిందన్నారు. ముందుజాగ్రత్తగా బావి నీటి సరఫరాను నిలిపివేసి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్నామన్నారు. అలాగే, పంచాయతీ ఆఫీసర్, ఎస్ఈ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారని అధికారులు తెలిపారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో, ఎపిడెమియాలజిస్టు గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందిస్తూ.. తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని సూచించారు. గ్రామస్థులకు సురక్షిత మంచినీరు అందించేలా చూడాలని, సమీప గ్రామాలపైనా దృష్టిసారించాలని ఆదేశించారు.

## చిన్నిచిన్న సమస్యలు పార్టీలో సహజమే



మొదటి పేజీ తరువాయి

ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా 'కాఫీ కబుర్లు' పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో లోకేష్ పాల్గని ప్రసంగించారు. టిడిపి యూనివర్సిటీ లాంటిందన్నారు. మై టిడిపి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, యాప్ ద్వారానే పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేస్తామన్నారు. పార్టీ కుటుంబం వంటిదని, చిన్న, చిన్న సమస్యలు సహజమన్నారు.క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, కుటుంబ సాధికార సారథులతో కలిసి కూర్చొని సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని చెప్పారు. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేసి స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలని దిశానిర్దేశం చేశారు.గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్రస్థాయి నేతలుగా, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉపముఖ్యమంత్రులుగా పనిచేయాలనేది పార్టీ సిద్దాంతం, విధానమని చెప్పారు. వైసిపి ఐదేళ్ల రాక్షస పాలన ఎలా ఉందో చూశామని తెలిపారు. ప్రజల మనస్సులు గెలుచుకునే విధంగా పనిచేయాలని, స్థానిక ప్రజలతో అనుబంధం ఏర్పరచుకోవాలని చెప్పారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఆదేశించారు. పనిచేసే వారిని ప్రోత్సాహిస్తా మన్నారు. అందరం ఒకే లక్ష్యంతో కలిసికట్టుగా పనిచేస్తేనే విజయాలు సాధిస్తామన్నారు. కష్టం లేనిదే ఫలితం లేదని, అందరూ కష్టపడాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, మాజీమంత్రులు ఎన్ అమర్‌నాథ్ రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఎ షరీఫ్, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, గౌతు శిరీష పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, విధులు, బాధ్యతలపై మార్గదర్శనం చేశారు. అనంతరం మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అభిప్రాయాలను లోకేష్‌కు నివేదించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి పార్టీ కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు స్వీకరించినన పరిశీలించి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

## నెలనెలా ఇంటివద్దకే పెన్షన్ల పంపిణీ

### ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ముందుకే వెళ్తున్నాం

### పరకామణి చోరీలో దోషులకు శిక్ష తప్పదు

### పెన్షన్లు పంపిణీ చేసిన అనగాని

**తిరుపతి :** ప్రతి పేద కుటుంబానికి నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పింఛన్ అందిస్తూ దేశంలోనే ఆదర్శప్రాయమైన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఎంతటి ఆర్థిక ఒత్తిడి, ఒడిదుడుకులు ఉన్నా నెలనెలా సక్రమంగా పెన్షన్లు అందిస్తున్న ఘనత సిఎం చంద్రబాబు నాయుడిదన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జీవకోన 48, 49 వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి నెలా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తూ పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతున్నామన్నారు. గత 17 నెలల వ్యవధిలో తిరుపతి జిల్లాలో ఒక నెలకు 2.62 లక్షల మంది లబ్దిదారులకు సుమారు రూ.113 కోట్ల పింఛన్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా.. విభజించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా తిరుపతి కేంద్రంగా రాయలసీమ జోన్‌ను పర్యాటక టూరిజం, ఇండస్ట్రీస్‌తో అభివృద్ధి చేస్తామన్నారు. తిరుమల పరకామని చోరీ కేసులో సీఐడీ విచారణ గడువు పూర్తి అవుతున్న నేపథ్యంలో నిందితులు ఎవరనేది క్లియర్‌గా తెలుస్తుందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పరకామణి చోరీ అంశాన్ని ప్రస్తావించారు. తప్పు చేసిన వారు ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. దొంగతనం చేసిన వ్యక్తితో రాజీకిపోవడం చరిత్రలో జరగని, వినని విషయమన్నారు. విచారణ పట్ల వ్యంగ్యంగా మాట్లాడే అర్హత భూమన కరుణాకర్ రెడ్డికి లేదని అన్నారు. అన్ని అబద్దాలు చెప్పి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారని మండిపడ్డారు. సూత్రధారి, పాత్రధారి ఆయనే కాబట్టి వ్యంగ్యంగా మాట్లాడుతారని వ్యాఖ్యలు చేశారు. రేణిగుంట సబ్ రిజిస్ట్రర్ నియామకంలో ఆనంద్ రెడ్డి కోర్టును ఆశ్రయించారని.. ఆ వ్యవహారంలో తప్పు ఉంటే ఐజీ, డిఐజి చర్యలు తీసుకుంటారని తెలిపారు. కల్తీ నెయ్యి, పరకామణిలో తప్పులు చేశామని ఒప్పుకుంటూనే, తాము చేయలేదని, ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని అన్నారు. ఏడుకొండల వాడి దగ్గర ఎవరు తప్పు చేసిన శిక్ష అనుభవించక తప్పదని మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.

## అరటి రైతుల పరిస్థితి దారుణం



మొదటి పేజీ తరువాయి

వంటి పంటలకు కూడా గిట్టుబాటు ధర దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. అలాగే ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఎలాంటి సహాయం అందించడంలేదని ఆరోపించారు. ఉచిత పంట బీమా లేదు.. విపత్తుల సమయంలో ఇన్‌పుట్ సబ్సిడీలు లేవు.. పంట సహాయం మాటలకే పరిమితం అంటూ విమర్శలు గుప్పించారు.. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టన్నుకు అరటి ధరను సగటున రూ.25,000 వరకు నిలబెట్టామని, అవసరమైతే రైతుల పంటను ఢిల్లీ వరకూ పంపేందుకు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేశామని.. అలాగే కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేసి రైతులను రక్షించాం అని గుర్తుచేశారు. యువత, రైతుల సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది అని విమర్శిస్తూ.. 'ఒక కిలో అరటి ధర 50 పైసలు అయితే.. ఆ రైతు చేతుల విలువ ఎంత?' అంటూ ప్రశ్నించారు వైఎస్ జగన్..

## ఛైర్మన్ మోషేన్ రాజుతో ఆరుగురు ఎమ్మెల్సీల భేటీ

### రాజీనామాలకు గల కారణాలపై ఛైర్మన్ ఆరా

### రాజీనామాను వెనక్కి తీసుకున్న జకియా ఖానమ్

### రాజీనామా ఆమోదించాలన్న మర్రి రాజశేఖర్

**అమరావతి :** ఎపి శాసన మండలి ఛైర్మన్ మోషేన్ రాజును వైసీపీ ఎమ్మెల్సీలు సోమవారం కలిశారు. తమ రాజీనామాలను ఆమోదించాలంటూ కోరారు. ఛైర్మన్‌ను కలిసిన వారిలో కర్రి పద్మశ్రీ, కల్యాణ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, జయమంగళ వెంకటరమణ, జకియా ఖానం, పోతుల సునీత ఉన్నారు. రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు ఒక్కొక్కరితో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు మాట్లాడి రాజీనామాలకు కారణాలు అడిగి తెలుసుకుంటున్నారు. కాగా ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ తన రాజీనామాను ఆమోదించడంలో ఛైర్మన్ జాప్యంపై ఇటీవల వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు.. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం రాజీనామాపై 4 వారాల్లోగా నిర్ణయం వెల్లడించాలని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు కాపీని ఆయన మండలి ఛైర్మన్‌కు అందజేశారు. ఇకపోతే ఛైర్మన్ మోషేన్ రాజు సూచన మేరకు డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానమ్ తన రాజీనామాను ఉపసంహరించుకున్నారు. పదవీ కాలం ఇంకా ఆరు నెలలే ఉన్నందున రాజీనామా వల్ల ఉపయోగం లేదని ఛైర్మన్ ఆమెకు సూచించారు. ఇప్పుడు రాజీనామా ఆమోదించినా కొత్త నోటిఫికేషన్ వచ్చే సమయం లేదనే విషయాన్ని వివరించారు. ఇంకా తక్కువ కాలమే పదవీకాలం ఉన్నందున ఎమ్మెల్సీగా కొనసాగాలని మోషేన్ రాజు సూచించడంతో.. రాజీనామా ఉపసంహరణకు జకియా ఖానమ్ అంగీకరించారు. అనంతరం తన ఉపసంహరణపై లేఖ ఇవ్వాలని ఛైర్మన్ కోరడంతో ఆమె లేఖ అందజేశారు. దీంతో రాజీనామా ఉపసంహరణ లేఖకు ఛైర్మన్ ఆమోదం తెలిపారు. ఇదిలావుంటే వైసీపీలో తనకు అన్యాయం జరిగింది అంటున్నారు ఎమ్మెల్సీ మర్రి రాజ్ శేఖర్.. మండలి ఛైర్మన్ తన రాజీనామా ఆమోదించే అవకాశం ఉందని తెలిపారు.. ఇక, తాను స్వచ్ఛందంగా రాజీనామా చేసిన విషయాన్ని మండలి ఛైర్మన్ కు చెప్పా అన్నారు.. 2025 మార్చి 19న నేను ఎమ్మెల్సీగా రాజీనామా చేశాన.. నా రాజీనామా మండలి ఛైర్మన్ కు ఇచ్చాను .. స్వచ్ఛందంగా రాజీనామా ఇచ్చాను అని స్పష్టం చేశారు.. ఇవాళ నన్ను హాజరు కావాలని మండలి ఛైర్మన్ కార్యాలయం నుంచి లెటర్ వచ్చింది? మీరు ఇష్ట పూర్వకంగా రాజీనామ చేసారా? అని అడిగారని తెలిపారు..స్వచ్ఛంద రాజీనామా నా హక్కు.. కారణాలు అవసరం లేదు.. నా నిర్ణయం అన్నారు ఎమ్మెల్యే మర్రి రాజ్‌శేఖర్.. అనారోగ్యమా.. బలవంతమా.. అనేవి ఉండవు.. రాజీనామా ఎలా చేయాలి.. అనే రూల్స్ ఉంటాయి.. రూల్ బుక్ ప్రకారం రాజీనామా చేశానని స్పష్టం చేశారు.. మరోవైపు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్నా తెలుగుదేశం ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉన్న పార్టీ అన్నారు.. నేను.. కమ్మ అని టీడీపీ తీసుకోలేదు.. నాకు గౌరవం ఇచ్చిన పార్టీ.. టీడీపీ అని పేర్కొన్నారు.. అసలు నన్ను వైసీపీ పక్కన పెట్టాల్సిన అవసరం ఏముందని మండిపడ్డారు.మండలి ఛైర్మన్ మోషేన్‌రాజును ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కలిశారు. తన రాజీనామాను ఆమోదించడంలో ఛైర్మన్ జాప్యంపై ఇటీవల వెంకటరమణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం రాజీనామాపై 4 వారాల్లోగా నిర్ణయం వెల్లడించాలని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు కాపీని ఆయన మండలి ఛైర్మన్‌కు అందజేశారు. మండలి ఛైర్మన్ వద్ద ఆరుగురు ఎమ్మెల్సీల రాజీనామాలు పెండింగ్‌లో ఉన్నాయి.

## తిరుమల పరకామణి కేసు

### నేడు హైకోర్టుకు సీఐడీ నివేదిక

**తిరుపతి :** టీటీడీ పరకామణి కేసు విచారణ సోమవారంతో పూర్తి అయినట్టు సమాచారం.. ఈకేసుకు సంబంధించి డిసెంబర్ 2న నివేదికను సమర్పించాల్సిందిగా హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం హైకోర్టుకు నివేదికను సమర్పించే అవకాశం ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు పరకామణి కేసును అక్టోబర్ 27న సీఐడీ అడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యనార్ నేతృత్వంలో సీఐడీ విచారణ చేపట్టింది. ఈ కేసులో వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ ఛైర్మన్లుగా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, అప్పటి ఈవో ధర్మారెడ్డితో పాటు పలువురిని సీఐడీ అధికారులు విచారించారు. మొత్తం 35 మందిని విచారించారు. అలాగే ఈ కేసులో ఫిర్యాదుదారుడు సీఐ సతీష్ కుమార్ విచారణకు వెళ్తూ హత్యకు గురవడం మరో సంచలనమనే చెప్పుకోవాలి. చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతిల్లో నిందితుడు రవికుమార్, ఆయనకు సంబంధించిన వారి ఆస్తులను పరిశీలించి, వాటి డాక్యుమెంట్లను సీఐడీ సేకరించింది. గత ప్రభుత్వంలో లోక్ అదాలత్ రాజీ నేపథ్యంలో తిరుపతి రెండవ అదనపు కోర్టు సిబ్బందిని కూడా సీఐడీ అధికారులు ప్రశ్నించారు. నేటితో ఈ కేసు విచారణ పూర్తి కానుంది. దీంతో సుమారు 156 పేజీల నివేదికను రేపు హైకోర్టుకు సీఐడీ సమర్పించే అవకాశం ఉంది.

## అందుబాటులోకి కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి

### ప్రారంభించిన ఎంపి శ్రీభరత్

**విశాఖపట్నం :** విశాఖనగరంలోని కైలాసగిరిపై ప్రతిష్మాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జిని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ.. వీఎంఆర్డీఏ ద్వారా పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు.



విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. సుమారు రూ.7 కోట్ల నిధులతో గ్లాస్ బ్రిడ్జిని నిర్మించినట్లు తెలిపారు. ప్రకతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకునేలా గ్లాస్ బ్రిడ్జి డిజైన్ చేశామన్నారు. త్వరలో కైలాసగిరిపై త్రిశూల్ ప్రాజెక్టు కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నట్లు తెలిపారు. ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదని.. గంటకు 250కి.మీ వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదన్నారు. ఒకేసారి 40 మంది పర్యాటకులు ఎక్కి ప్రకృతి అందాలు వీక్షించవచ్చని తెలిపారు.

## బాన్సువాడలో ఘనంగా తెలంగాణ ఉద్యమ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య 16వ వర్ధంతి



**బాన్సువాడ - డిసెంబర్ 1 (సమయం న్యూస్):** తెలంగాణ ఉద్యమ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య 16వ వర్ధంతి బాన్సువాడలో ఘనంగా నిర్వహించారు. శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పాల్గొని కిష్టయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.పోచారం మాట్లాడుతూ“2009 డిసెంబర్ 1న తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన కిష్టయ్య త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ఆయన ధైర్యం ఈ తరం యువతకు మార్గదర్శకం” అని పేర్కొన్నారు .కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం గంగాధర్, ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి జిన్నా రఘురామయ్య, ముదిరాజు సంఘం మండల అధ్యక్షుడు గడమల లింగమేశ్వర్, పాత బాన్సువాడ అధ్యక్షుడు కనుకుట్ల రాజు, బుడ్మి నాందేవ్, సోమన్న గారి హన్మండ్లు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమకారులతో పాటు ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

## చిన్నారిపైనే సత్తా - తెలంగాణ స్టేట్ పవర్‌లిఫ్టింగ్‌లో మెరిసిన అద్భుత ప్రతిభ




**హైదరాబాద్, డిసెంబర్ 1:** అమీన్పూర్‌లోని శ్రీ బాలాజీ గ్రాండ్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన డబ్ల్యుపిసి తెలంగాణ నాలుగో ఓపెన్ స్టేట్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో నాలుగేళ్ల చిన్నారి అసాధారణ ప్రతిభను కనబరిచి అందరి దృష్టిని ఆకర్షించింది. యాప్రాల్‌కు చెందిన ఈ బాలిక 20 కిలోల కేటగిరీలో రాష్ట్ర స్థాయి పతకాన్ని కైవసం చేసుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా హాజరైన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ “చిన్నారి ఇంత చిన్న వయసులో రాష్ట్రస్థాయి వేదికపై ఇలాంటి సత్తా చాటడం నిజంగా గర్వకారణం. ఇది ఆమె క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదలకు నిలువెత్తు నిదర్శనం. ఇలాంటి ప్రతిభావంతుల పిల్లలు భవిష్యత్తులో తెలంగాణ క్రీడలకు మరింత పేరు తెస్తారు” అని అభినందించారు.క్రీడాకారిణిని తీర్చిదిద్దిన కోచ్‌లు, ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులు, విజయవంతంగా పోటీలు నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. చిన్నారి మా విజయంపై క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆమె భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎన్నికల సమయములో వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, సోషల్ మీడియా లపై రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

-ఎస్సై విఠల్ రెడ్డి



**యాలాల మండలం, డిసంబర్,01-12(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా యాలాల మండల ప్రజలకు గమనిక ఎన్నికల సమయంలో గ్రామాలలో వాట్సాప్ ,ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, మొదలైన సోషల్ మీడియా వేదికల్లో ఒక వర్గం మీద మరొక వర్గం రెచ్చగొట్టే/ ద్వేషపూరిత/ వర్గ వైషమ్యాలు రేకేతించే వాక్యాలు, పోస్టులు, వీడియోలు పెడితే పెట్టిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి..అదే విధంగా వాట్సాప్ గ్రూప్స్ లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ల పై కూడా చర్యలు తీసుకోబడతాయి.ఎన్నికల సమయంలో శాంతి భద్రతల కోసం ప్రజలు సహకరించాలని యాలాల మండల ఎస్సై విఠల్ రెడ్డి మండల ప్రజలకు తెలియజేశారు.

## నేడు టి ఎన్ జి ఓభవనంలో వక్ఫ్ ఉమ్మిద్ పోర్టల్ , ఎస్ ఐ ఆర్ పై సదస్సు



**ఖమ్మం, డిసెంబర్ 1: ( సమయం న్యూస్ ) :** ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ఈద్గాలు ,ఖబర్ స్థాన్ లు , ఆశురా□ నాలు , దర్గాలు పరిరక్షణకుకేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఉమ్మిద్ పోర్టల్ , ఎస్ ఐ ఆర్ అంశాలలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం నగరంలోని టీఎన్జీఓభవనంలో అవగాహన సదస్సు తలపెట్టినట్లు జమియత్ ఉలేమా ఏ హింద్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు , రాష్ట్ర ఉపాధ్యక్షుడు మౌలానా మొహమ్మద్ సయీద్ అహమద్ ఖాస్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రజమీయత్ ఉలేమా ఏ హింద్ అధ్యక్షులు మౌలానా సయ్యద్ షాఎ సానొద్దీన్ ఖా స్మిఅధ్యక్షత వహిస్తారని, హాఫిజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాబిర్ , తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్హాతుల్లా హుస్సేనీ లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుకు అధిక సంఖ్యలో విచ్చేసి , జయప్రదం చేయాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మొదటి విడత లో బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఏకగ్రీవ ప్రభంజనం



**బాన్సువాడ డిసెంబర్1(సమయం న్యూస్) :** బాన్సువాడ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ శక్తివంతమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. పార్టీ నాయకత్వం సూచనల మేరకు రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖులు, మాజీ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో అభ్యర్థుల ఎంపిక నుండి నామినేషన్ దాఖలు వరకు మొత్తం ప్రక్రియ శ్రద్ధగా నిర్వహించారు. ఈ క్రమంలో వర్ని మండలంలో ఎనిమిది గ్రామ పంచాయతీలు, కోటగిరి మండలంలో రెండు గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఏకైక నామినేషన్లు వేయడంతో పోటీ లేకుండానే ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. గ్రామస్థాయిలో ప్రజల మద్దతు స్పష్టంగా కనబడటంతో కాంగ్రెస్ అభ్యర్థులకు అనుకూల వాతావరణం ఏర్పడింది.వర్ని మండలంలోని రూప్లానాయక్ తండా, మల్లారం, వకీల్ ఫారం, శంకోరా, రాజ్‌పేట, సిద్ధాపూర్, చింతలపేట తండా, చెల్క తాండాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, ఈ ప్రాంతంలో పార్టీ ప్రభావం ఎంత బలంగా ఉందో మరోసారి నిరూపించింది. అదే విధంగా కోటగిరి మండలంలోని రాంపూర్, అడకాస్‌పల్లి గ్రామాల్లో కూడా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు ప్రత్యర్థులేమీ లేకుండానే విజయాన్ని సాధించారు. ప్రజలు స్వచ్ఛందంగా ఏకగ్రీవ నిర్ణయానికి అంగీకరించడం గ్రామాల్లో పార్టీ పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత బలపరచింది.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూఈ విజయాలు కాంగ్రెస్ పార్టీకి లభిస్తున్న ప్రజాభిమానానికి నిదర్శనమని మాజీ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.“బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై చూపుతున్న విశ్వాసమే ఈ ఏకగ్రీవ విజయాలకు మూలం. గ్రామాల్లో జరిగిన అన్ని నిర్ణయాలు పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో, పారదర్శకంగా జరిపాం. ఇంకా ఎన్నికలు జరగాల్సిన గ్రామ పంచాయతీలన్నింటిలో కూడా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులే గెలుస్తారని మా విశ్వాసం. ప్రజలు అభివృద్ధి కోరుకుంటున్నారు. సంక్షేమాన్ని కోరుకుంటున్నారు. అందుకే వారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే ఎన్నుకుంటున్నారు” అని ఆయన తెలిపారు.అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పేదలకు చేరవైన సంక్షేమ పథకాలు, గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలను మెరుగుపరచే చర్యలు ప్రజల మనసులను గెలుచుకున్నాయని ఆయన వివరించారు. గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్‌లకు ఇచ్చే అధికారాలు, గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించాయని తెలిపారు.“కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను బలపర్చే దిశగా దృఢంగా పనిచేస్తోంది. సర్పంచ్‌లు స్వతంత్రంగా, స్పష్టతతో పనిచేయడానికి ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తోంది. ప్రజల సంక్షేమమే మా ధ్యేయం. అదే మా అభ్యర్థుల విజయానికి పునాది” అని భాస్కర్ రెడ్డి అన్నారు.

# యువకౌలు రైతు వీరన్న ఆత్మహత్య బాధాకరం

- ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి
- మరోసారి రైతులు ఆత్మహత్య కు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం, డిసెంబర్ 1 :( సమయం న్యూస్ )** జిల్లాలోని నేలకొండపల్లి మండలం లో గల శంకరగిరి తండాలో కౌలు రైతుబానోతు వీరన్న తాను పండించినపంటలకు మద్దతు ధరలు లభించని స్థితి, అప్పులు పెరుకుపోయిన దుస్థితి నేపథ్యంలో యువ కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడటంబాధాకరమని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్‌సోమవారం ఒక ప్రకటనలో వేడుకొన్నారు. రైతుల ఆత్మహత్యలు ప్రభుత్వం చేసిన హత్యలని ఆరోపించారు. సినిమా నిర్మాతలు లాస్ కాకూడదనే వంద రూపాయల టికెట్లను వేయి రూపాయలకుఅనుమతించేప్రభుత్వాలు , రైతులకు కనీసం మద్దతు ధర కల్పించడంలో విఫలం కావడం సిగ్గుచేటు అన్నారు. 10 ఎకరాల కౌలు , 15 లక్షల రూపాయల అప్పు , వేసిన మిర్చి ,పత్తి , చెరుకు పంటలకు మద్దతు ధరరాకుండా పోయిన నేపథ్యం , అప్పులు ఎలా చెల్లించాలని మనోవేదన వెరసిఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించాయని అన్నారు. ఇలాంటి ఆత్మ హత్యల పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలని , మరోసారి ఇటువంటి జరగకుండా ఆత్మహత్యలు నిరోధించాలని కోరారు. ప్రతిసారి ఇటువంటి ఆత్మహత్యలకు రైతులు పాల్పడటం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదనిహితవు పలికారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగిన విధంగానే కాంగ్రెస్ పాలనలో కూడా ఆత్మహత్యలకు పాల్పడటం దారుణం అన్నారు. పార్టీలకతీతంగా , రాజకీయాలకతీతంగా ఇలాంటిసంఘటనలు జరగకుండా సభ్య సమాజం ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. ఇదిలాగే కొనసాగితే జరగబోయే పరిణామాలకు ఫలితం అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వ వెంటనే ఆత్మహత్యకు పాల్పడిన యువ కౌలు రైతు వీరన్న కుటుంబాన్ని ఆదుకోవాలని , పంటకు పెట్టుబడి సహాయం కల్పించడంతోపాటు పంట నష్టపోయిన వెంటనే పంట నష్టపరిహారాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కల్తీ విత్తనాల పట్ల ప్రభుత్వం అధికారులు కఠినంగా వ్యవహరించాలని , అదేవిధంగా కల్తీ విత్తనాల వల్ల పంట నష్టపోయిన రైతులకు , ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతు కుటుంబాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆదుకోవాలని కోరారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- ఎలాంటి తప్పిదాలు,పొరపట్లకు తావులేకుండా
- ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలి
- కలెక్టర్ ప్రతిక్ జైన్





**వికారాబాద్ మండలం, డిసంబర్,01(సమయం న్యూస్)** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని వికారాబాద్ మండలం పులు మద్ది గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలుపుతూ, వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు.కలెక్టర్ తో పాటు ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎం పి డి ఓ నవీన్ కుమార్, ఎం ఆర్ ఓ లక్ష్మి నారాయణ, అధికారులు ఉన్నారు.

# మోమిన్ పేట మండల నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



**మొమిన్ పేట మండలం, డిసంబర్,01(సమయం న్యూస్)** మోమిన్ పేట్ మండలం గ్రామ పంచాయతీ, వెల్చాల గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ ల ప్రక్రియ ను పరిశీలించారు. ఎన్నికలను పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు, పొర పాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహి ంచాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచి ంచారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థి తుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్ లు స్వీకరించేందుకు టోకెన్లు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలుపుతూ, వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు.కలెక్టర్ తో పాటు ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, ఎం పి డి ఓ సృజన సాహిత్య, ఎం ఆర్ ఓ రవీంద్ర, అధికారులు ఉన్నారు.

# ప్రజా పాలన సంబరాలలో ఉద్యోగులకు భాగస్వామ్యం కల్పించండి

**హైదరాబాద్, డిసెంబర్ 01(సమయం న్యూస్) :** రాబోయే ప్రజాపాలన సంబురాలు డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యలో, ఎన్నికలకు ముందు ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. TG EJAC ప్రభుత్వానికి కొన్ని డిమాండ్లను పెట్టింది. అందులోడీఏ విడుదలప్రభుత్వము ప్రతి ఆరు నెలలకొకసారి డీఏ విడుదల చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, లిఖిత పూర్వకంగా ఇచ్చిన 64 హామీల మేరకు విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు నెం.78 జూన్ 13 వ తేదిన విడుదల చేసిన ఉత్తర్వులను అనుసరించి మంజూరై పెండింగ్‌లో ఉన్న డీఏ ను ప్రజాపాలన సంబురాలకు ముందుగా విడుదల చేసి తమను సైతం సంబురాలలో భాగస్వామ్యం చేయాలని TG EJAC రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.



**ఉద్యోగుల ఆరోగ్య కార్డుల మంజూరు**

ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై మంత్రివర్గ ఉపసమితి ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. దీన్నీ వెంటనే అమలు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలు మార్లు తమతో జరిపిన సమావేశాలలో చెబుతున్నప్పటికీ అమలు కావడం లేదని, దీనివల్ల ఉద్యోగులు పెన్షనర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. EHS స్కీం వెంటనే అమలు చేసి, ఉద్యోగులు మరియు పెన్షనర్లకు వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని TG EJAC విజ్ఞప్తి చేసింది.

**పెండింగ్ బిల్లుల విడుదల...**ప్రభుత్వం ఇటీవల పెండింగ్ బిల్లులపై ₹700 కోట్లు విడుదల చేసినప్పటికీ, వాస్తవ అవసరం ₹1,500 కోట్లుపైగా ఉంది. రాష్ట్రంలో నెలకు సగటున 600 మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండటంతో బకాయిలు భారీగా పేరుకుపోతున్నాయి. మిగిలిన మొత్తం విడుదల చేసి రిటైర్డ్ ఉద్యోగులు,వారి కుటుంబాలు ఇబ్బందులు పడకుండా చూడాలని TG EJAC కోరింది. అలాగే 2010 సంవత్సరం కంటే ముందుగా నియామకమైన ప్రభుత్వ ఉపాధ్యాయులందరికి TET అర్హత పరీక్ష తప్పనిసరిగా పాస్ కావాలన్న నిబంధన నుండి మినహాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు.ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను 9 డిసెంబర్‌కు ముందుగానే ఈ సమస్యలను పరిష్కరించాలని TG EJAC ప్రభుత్వాన్ని కోరింది. ఇలా చేయడం ఉద్యోగుల్లో నమ్మకాన్ని పెంపొందించడమే కాకుండా, ప్రభుత్వం–ఉద్యోగుల సంబంధాలు మరింత బలపడేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమములో మారం జగదీశ్వర్, తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ఏలూరి శ్రీనివాసరావు,పుల్గం దామోదర్ రెడ్డి, వెంకట్ , సదానంద్ గౌడ్, వంగ రవీందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ముజీబ్ హుస్సేన్, ఎ. సత్యనారాయణ, వెంకట్, దామోదర్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, తిప్పర్తి యాదయ్య, లింగారెడ్డి, కస్తూరి వెంకటేశ్వర్లు, దాస్య నాయక్, అనిల్‌కుమార్, బి. శ్యామ్, కృష్ణయాదవ్, డాక్టర్ రామారావు, శ్రీకాంత్, కటకం రమేష్ ,షౌకత్ హుస్సేన్, శిరీష, మోహన్ నారాయణ, మొహమ్మద్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లో భద్రత అత్యంత ముఖ్యం

- రైలు కార్యకలాపాలనిర్వహణలో భద్రత అత్యంత ముఖ్యమైనది
- దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ



**సికింద్రాబాద్ డిసెంబర్1( సమయం న్యూస్) :** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈ రోజు అనగా డిసెంబర్ 1, 2025న సికింద్రాబా ద్‌లోని రైల్ నిలయంలో రైలు కార్యకలాపాల భద్రత మరియు సమయపాలనపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షాసమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ శ్రీ సత్య ప్రకాష్ గారు, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు

జనరల్ మేనేజర్ ఈ సమీక్షను ప్రారంభిస్తూ రైలు కార్యకలాపాలలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఉందని నొక్కి చెప్పారు. భద్రతా మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు మరియు క్షేత్ర స్థాయిలో నిరంతర కౌన్సెలింగ్ మరియు అవగాహన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. భద్రతా పద్ధతులను ఒకేసారి తీసుకునే చర్యలుగా పరిగణించకుండా, ఒక అలవాటుగా చేసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు .

**దృష్టి సారించవలసిన ముఖ్య అంశాలు**

యార్డులు, లెవల్ క్రాసింగ్‌ల వద్ద మరియు షంటింగ్ కదలికల సమయంలో భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించడం.శీతాకాల సంసిద్ధత, పొగమంచు భద్రతా పరికరాలపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం మరియు జోన్ వ్యాప్తంగా తగినంత భద్రతకు సంబంధించిన నిల్వల లభ్యతను నిర్ధారించడం.భద్రతకు హాని కలగకుండా సమయపాలన పాటించడానికి విభాగాల వేగాన్ని పర్యవేక్షించడం.సిబ్బంది సంక్షేమం, ఆపరేటింగ్ సిబ్బందికి సరైన విశ్రాంతి మరియు నియంత్రిత పని గంటలను హామీ ఇచ్చే ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయడానికి సూచనలు.జనరల్ మేనేజర్ ముఖ్యంగా శీతాకాల పరిస్థితుల్లో సజావుగా మరియు సురక్షితంగా రైలు కార్యకలాపాలు జరిగేలా చూసుకోవడానికి నిరంతర అప్రమత్తత మరియు చురుకైన చర్యలు అవసరమని నొక్కి చెప్పారు. భద్రత మరియు సమయపాలన యొక్క అత్యున్నత ప్రమాణాలను పాటించాలని ఆయన అధికారులందరిని కోరారు.

# సెకండ్ ఫేస్ జి పి ఎన్నికల ఆర్ ఓ శిక్షణ ఎన్నికల నియబంధన ల మేరకు విధులు నిర్వహించాలి.

- జిల్లా కలెక్టర్



**సూర్యాపేట( సమయం న్యూస్) :**గ్రామపంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ ఆఫీసర్లు నిష్పక్షపాతంగా, పార దర్శకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఫేస్–II రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని రిటర్నింగ్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు రిటర్నింగ్ ఆఫీసర్ కు పూర్తి బాధ్యత ఉంటుందని, అభ్యర్థి రోజు వారి ఎన్నికల ఖర్చు వివరాలను తనిఖీ చేయడం, వివరాలు ఇవ్వడంలో విఫలమైతే వారికి నోటీసులు జారీ చేసే అధికారం, మండల కేంద్రం నుండి పోలింగ్ మెటీరియల్ సర్పంచ్, వార్డు పోలింగ్ కేంద్రానికి, పి ఓ కి అందచేయాలని మీకు సంబంధించిన గ్రామపంచాయతీలో పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు మరియు ఇతర పోలింగ్ ఏర్పాట్లు పరిశీలించాలని, ఓటర్లకు బిఎల్ఓ ద్వారా ఫోటో ఓటర్ స్లిప్స్ పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందిని పోలింగ్ స్టేషన్ కు పంపించడం సామాగ్రి సరఫరా, పోలింగ్ సమర్థవంతంగా పర్యవేక్షించడం, పై అధికారులకు నివేదికలు పంపించాలని, పోలింగ్ జరిగేటప్పుడు ఏదైనా అనుకోని సమస్య ఎదురైతే వాటిని పరిష్కరించాలని కౌంటింగ్ ప్రదేశం, పోలీస్ సిబ్బంది, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు, ఫలితాలు ప్రకటించుట, ఉప సర్పంచ్ ఎన్నిక, ధ్రువపత్రాల పంపిణీ, వ్యయాన్ని పర్యవేక్షించటం, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ సంబంధిత విధులు రిటర్నింగ్ ఆఫీసర్లు సమర్థవంతంగా నిర్వహించాలని పూర్తిగా చెక్ లిస్ట్ ప్రకారం బాధ్యతలు నిర్వహించాలని, ఎలాంటి పొరపాటు జరిగినచో ఎన్నికలపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కోల్పోవడం జరుగుతుందని, ప్రజాస్వామ్య బద్ధంగా, బాధ్యతయుతముగా ఎన్నికల విధులు నిర్వహించి సూర్యాపేట జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేయడం మీ అందరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిపిఓ యాదగిరి, డి ఆర్ డి ఏ పి డి వి వి అప్పారావు, డీఎఫ్ఓ సతీష్, ట్రైనర్లు రమేష్, వెంకటేశ్వర్లు,రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎంపీజే ఉపాధ్యక్షులుగా షేక్. ఖాసిం



**ఖమ్మం, డిసెంబర్ 1 : ( సమయం న్యూస్ )** సామాజిక న్యాయం, శాంతి స్థాపన కోసం కృషి చేస్తున్న ఎంపిజే ( మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ) సంస్థ రాష్ట్రవ్యాప్తంగా కొత్త నిర్వాహక సభ్యులను ఎన్నుకుంది. ఖమ్మం జిల్లా నుంచి షేక్ .ఖాసిం ను సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ ఆధ్వర్యంలో 2025–2027 కాలానికి కొత్త సభ్యుల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా షేక్ ఖాసిం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన ఎంపిజే ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కూడా పని పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా సోమవారం ఖమ్మంలో ఎంపీజే కార్యదర్శి బొగ్గవరపు సతీష్, కోశాధికారి ఎండి హకీమ్, ఉపాధ్యక్షులు యండి జహీర్, ఎండి రజబ్ అలీ, కార్యదర్శి ఎస్.డి. రఫీ, సభ్యులు ఎండి గౌస్, ఎండి రజాక్, ఎండి ఖలీమ్, ఎస్కే షరీఫుద్దీన్, ఎండి అహ్మద్, ఎస్ కె హుస్సేన్, ఎండి పాషా, షేక్ సైదులు, ఎస్.డి. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సర్పంచ్ అభ్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా కాంగ్రెస్‌లో చేరిక



**బాన్సువాడ డిసెంబర్ 1(సమయం న్యూస్) :** వర్ని మండలంలో రాజకీయ రంగంలో ముఖ్య పరిణామం చోటుచేసుకుంది. జలాల్‌పూర్ గ్రామానికి చెందిన బీజేపీ సర్పంచ్ అభ్యర్థి ముష్టిగొల్ల పల్లవి మోహన్ , కాంగ్రెస్ అభ్యర్థి నరేడ్ల మమత బాలు కి మద్దతు ప్రకటిస్తూ, అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి సమక్షంలో పల్లవి మోహన్ గారు పార్టీ కండువా ధరించారు. పార్టీ బలోపేతం, గ్రామ అభివృద్ధి, సమన్వయంతో పని చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.తన సర్పంచ్ నామినేషన్‌ను ఉపసంహరించుకుని కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వడం ద్వారా గ్రామ రాజకీయాల్లో కొత్త మార్పుకు నాంది పలికిందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో వర్ని మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెద్దెముల్ మండల ప్రజలకి మరియు యువతకి పలు సూచనలు- ఎస్సై పి.శంకర్



**పెద్దెముల్ మండలం, డిసంబర్,01(సమయం న్యూస్) :** ఎన్నికల నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికలు జరుపుకోవాలని సంతోషంగా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎవరు కూడా సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూ డదని.వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దెముల్ మండల ఆయా గ్రామాల ప్రజలకు ఎన్నికల నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికలు జరుపుకోవాలని ఆడుతూ సంతోషంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని ఎవరు కూడా సోషల్ మీడియా వేదికగా రెచ్చగొట్టే పేస్టులు పెట్టకూడదని పెద్దెముల్ మండల ఆయా గ్రామాల ప్రజలకు యువతకు విజ్ఞప్తి చేశారు.సోషల్ మీడియా వేదికల్లో రెచ్చగొట్టే / ద్వేషపూరిత / వర్గ వైషమ్యాలు రేకెత్తించే వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలు పెడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి...అదే విధంగా వాట్సాప్ గ్రూప్స లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్లపై కూడా చర్యలు తీసుకోబడతాయి.ఎన్నికల సమయంలో శాంతి భద్రతల కోసం ప్రజలందరూ సహకరించాలని పెద్దముల్ ఎస్సై పి.శంకర్ విజ్ఞప్తి చేశారు

# వక్ఫ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు



**సమయం న్యూస్ గజ్వేల్ డిసెంబర్ 1 :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని వక్ఫ్ బోర్డ్ భూముల్లో అక్రమంగా రాత్రికి రాత్రి నిర్మాణాలు జరుగుతున్నాయి మున్సిపల్ అధికారులు రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్టు వదిలి వేస్తున్నారు ఇక్కడ గజం 50,000 పలుకుతుండగా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు ఇట్టి నిర్మాణాలపై కలెక్టర్ దృష్టి సాగించగలరని పలువురు కోరుతున్నారు కొందరు నేతలు ఈ భూముల వెనుక ఉండి ముందుకు నిర్మాణాలు జరిపిస్తున్నారు జాలిగామ బైపాస్ రోడ్ లో వక్ఫ్ స్థలంలో వాణిజ్యసముదాయాల నిర్మాణం చేస్తున్నారు

# 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ.

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, డిసెంబర్ 1:( సమయం న్యూస్ ) :** ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి గైర్హాజరైన 10 మంది అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి 10 మంది అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం అందించకుండా గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.ఎన్నికల విధులు చాలా కీలకమని, వీటిని సరిగ్గా చేసేందుకు సిబ్బందిని సన్నద్ధం చేసేందుకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తే, వీటికి హాజరు కాని 10 మంది అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, వీరిపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోవద్దో సమాధానం ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఘనంగా కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి

- ట్యాంక్ బండ్ పై కిష్టయ్య ముదిరాజ్ విగ్రహం ఏర్పాటు చేయాలి
- జేఏసీ, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ



**పరిగి మున్సిపల్ (మం)డిసంబర్,01(సమయం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సాధన మలి దశ ఉద్యమ తొలి అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతి కార్యక్రమాన్ని జేఏసీ మరియు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ మలి దశ ఉద్యమ సమయంలో రాష్ట్ర సాధన కోసం తన తుపాకీతో కాల్చుకొని ఆత్మార్పణ చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో తొలి అమరుడిగా ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని, ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కార్యక్రమంలో నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పరిగి నియోజకవర్గ అధ్యక్షులు దోమ రామచంద్రయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి దవాఖాన కృష్ణయ్య ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి దేశమోని మాణిక్యం ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు దోమ శ్రీశైలం ముదిరాజ్ పాల్గొన్నారు.అదే విధంగా ముదిరాజ్ సంఘం, ప్రజా సంఘాలు, బీసీ సంఘాల నాయకులు పర్షమోని బాబయ్య ముదిరాజ్, బాబు ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, జాపరి నారాయణ ముదిరాజ్, జనార్దన్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, ఆర్. వెంకటేష్ ముదిరాజ్, అంజి ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, రమేష్ చారి, డి. యాదయ్య, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.కిష్టయ్య అమరత్వం తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు.

# కొడంగల్‌లో నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు





**బొంరస్ పేట మండలం, డిసంబర్,01(సమయం న్యూస్) :** బొంరస్ పేట మండలంలోని చౌదర్ పల్లి గ్రామములో వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల యాంకి గ్రామ నికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 15 మంది కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిక వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# ఎన్నికల నామినేషన్ పక్రియను పరిశీలించినా అదనపు జిల్లా కలెక్టర్



**నర్మేట డిసెంబర్01( సమయం న్యూస్) :** జనగాం నర్మెట్ట మండలాల్లో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ (లొకల్ బాడీస్) పింకేష్ కుమార్ సోమవారం పరిశీలించారు.మొదటగా జనగాం మండలంలోని వడ్లకొండ గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, నామినేషన్ రిజిస్టర్‌లు, వీడియో రికార్డింగ్, భద్రతా చర్యల అమలు వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు.తదుపరి నర్మెట్ట మండలంలోని హన్మంతపూర్ క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లు, అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ, సిబ్బంది సమన్వయం, నియమావళి అమలు వంటి అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం జరగకుండా సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని... ప్రజాస్వామ్య ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి." అని సూచించారు.ఈ కార్యక్రమం లో SDC సుహాసిని, ఎంపీడీఓ లు, MPO లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి.రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్**




**మహబూబాబాద్, డిసెంబర్.1( సమయం న్యూస్).:** మహబూబాబాద్ జిల్లాను హెచ్.ఐ.వి.రహిత జిల్లాగా నిర్మించడంలో యువత పాత్ర కీలకమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక ఐ.యం.ఏ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హెచ్.ఐ.వి. వ్యాధిగ్రస్తులు అందరూ మందులు క్రమం తప్పకుండా వాడుతూ, పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు.అంతే కాకుండా విద్యార్థులు, అన్నీ శాఖల సమన్వయంతో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఈ వ్యాది నివారణ లో తమ వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నిర్వహిస్తున్న కార్యక్రమాల పైన వివరించడం జరిగింది హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మందులు క్రమం తప్పకుండా తీసుకొని ఏ.ఆర్.టి. సిబ్బందిచే సలహాలను తీసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలని తెలిపారు.జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ ముఖ్యంగా యువత హెచ్ఐవి బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని తమ యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకోవాలని, ఈ సమస్య ఏ ఒక్కరిదో కాదని, ఇది సామాజిక అంశం అని, ప్రజలందరూ భాగస్వాములై గుర్తెరిగి అవగాహన కల్పించాలని కోరారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డాక్టర్ చింత రమేశ్ మాట్లాడుతూ వైరస్‌తో జీవిస్తున్న ప్రజలకు వారికి మద్దతు మరియు సంఘీభావం అంధించాలని ప్రజలకు అవగా హన కల్పించాలని, మరియు పరీక్షలు, చికిత్సను ప్రోత్స హించాలని పేరుకొన్నారు.ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూఈ సంవత్సరం థీమ్ అంతరాయన్ని అధిగమించడం ఎయిడ్స్ ప్రతి స్పందనను మార్చడం అని తెలుపుతూ, జిల్లాలో ఇప్పటివరకు 9511 మందికి హెచ్ ఐవియ పరీక్షలు నిర్వహించగ 43 మంధి కి హెచ్ఐవి వున్నట్లు గుర్తించామని , 5228 మంది గర్భిణీ స్త్రీలను పరీక్షించగా 6 గురు హెచ్ఐవిచ వున్నట్లు గుర్తించమన్నారు. ముగ్గురు గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవం చేయడం జరిగిందని తల్లి, బిడ్డలకు మందులు అందాయన్నారు.అనంతరం ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, వకృత్వా, రంగోలి పోటీలలో నిజేతలకు నగదు బహుమతి, సర్టిఫికేట్ల తో పాటు వె-ంమోంటోలను అతిదుల ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ లక్ష్మీనారా యణ, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఎయిడ్స్ ప్రాజెక్టు సి యెస్ ఓ సారయ్య, సర్వోదయ యూత్ యన్ జి ఓ విహన్ స్వచ్ఛంద సంస్త ప్రతినిదులు ఆరోగ్య విద్యా బోదకు లు కె వి రాజు, శారధ, డి పి యం ఓ లు యెల్లయ్య, వాల్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, టిబి ప్రోగ్రాం మేనేజర్ నీలిమ శ్వేత, అశోక్, వైద్యాధికారులు డాక్టర్ అర్జున్, మౌనిక, సురేశ్, నర్సింగ్ కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు, ఐసిటిసి కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ర్యాండమైజేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, డిసెంబర్-01:( సమయం న్యూస్).:** పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల వారిగా సిబ్బంది కేటాయింపు నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ టి-యాప్ లో నమోదు చేయా లని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవస రమైన సామాగ్రి ప్రోక్యూర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్ప నిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందేలా చూడాలని అన్నారు. కేంద్రాలకు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు పంపాలని కలెక్టర్ సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య,సంబంధితఅధికారులు, పాల్గొన్నారు.

# 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని.**









**నారాయణపేట,డిసంబర్,02,(సమయం న్యూస్):** సోమ వారం హైదరాబాదు నుండి ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో సమావేశం నిర్వహించారు. రెండవ విడత నామినేషన్ల స్వీకరణ, వచ్చిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహి ంచాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహిం చాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయిం పు, పోస్టల్ బ్యాలెట్ బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల సాధారణ పరిశీల కురాలు సీతాలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, నామినేషన్ల పరిశీలన కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికల ను ప్రశాంతంగా ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్,ఎస్.ఎస్.టి,ఎం.సి.సి ,ఎన్నికల వ్యయ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారుజిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్క రించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు రాం డమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని, అవసరమైన బ్యాలెట్ బాక్సులను కేటాయించడం జరిగిందని అదేవి ధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కూడా సమకూరుస్తున్నట్లు తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు,మైక్రో అబ్జర్వర్ లను నియమించ నున్నట్లు తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్ష పాతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పా ట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సేకరణ పనులు వారం రోజులలో పూర్తి చేయాలి.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- శ్రీపాద మార్గ్, జాతీయ రహదారి భూ సేకరణ పై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, డిసెంబర్-01( సమయం న్యూస్).:** పెండింగ్ భూ సేకరణ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో శ్రీపాద ఎస్.డి.ఆర్, జాతీయ రహదారి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంచిర్యాల వరంగల్ 4 లైన్ గ్రీన్ ఫీల్డ్ హైవే, మంథని లోని శ్రీపాద ఎస్.డి.ఆర్ నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శ్రీపాద ఎస్.డి.ఆర్. నిర్మాణం సంబంధించి భూ సర్వే పనులు పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జాతీయ రహదారి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# రూ.130 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన బల్దియా కౌన్సిల్.

- మేయర్ అధ్యక్షతన బల్దియా సర్వ సభ్య సమావేశం
- పాల్గొన్న శాసన మండలి,శాసనసభ్యులు కార్పొరేటర్లు

**వరంగల్ డిసెంబర్ 1( సమయం న్యూస్).:** సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది ఈ సందర్భం గా కౌన్సిల్ 39 అంశాలకు, రూ.130 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది. ఇట్టి సమావేశం లో శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కార్పొరేటర్లు పాల్గొన్నారు.ముందుగా ఇటీవల మృతి చెందిన ప్రముఖ సహజ కవి అందెశ్రీ తో పాటు మాజీ కౌన్సిలర్ బైరీ సాంబయ్య లకు కౌన్సిల్ లో నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ...

కౌన్సిల్ సమావేశానికి హాజరైన గౌరవ ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు అధికారులు అందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి పండుగల శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఇటీవల మొంథా తుఫాన్ వరదల వల్ల వరంగల్ మహా నగరపాలక సంస్థలోని కాలనీలు జలదిగ్బంధంలో ఉన్నాయని తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారు హుటాహుటిన ఏరియల్ సర్వే నిర్వహించి వరంగల్ నగరానికి చేరుకొని పలు ప్రాంతాల్లో వరద బాధిత కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకొని వారికి ఆర్థిక భౌతిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అండగా ఉన్నదని ధైర్యం కల్పించారు.వరదల్లో నష్టపోయిన ఓరుగల్లు నగర ప్రజలకు సహాయం చేస్తానని ఇచ్చిన మాటను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు నిలుపుకొన్నారు. వరద వల్ల దెబ్బతిన్న ఒక్కొక్క ఇంటికి 15,000/- వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దినితోపాటుగా వరద బాదిత కుటుంబాలకు ఒక నెల రేషన్ అదనంగా మంజూరు చేశారు. గ్రేటర్ వరంగల్ లోని 6400 మంది కుటుంబాలు ఆర్థిక సహాయం పొందిన కుటుంబాల తరఫున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి వరంగల్ మహా నగర ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.వరద ముంపు తప్పించేందుకు, నగర ప్రజల ఇబ్బందులను శాశ్వత పరిష్కారం దిశగా దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చెయ్యాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేశాం. త్వరలోనే వరద ముంపు శాశ్వత నివారణ పనులు ప్రారంభం కానున్నాయి. గత 15 ఏళ్లుగా ఏర్పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, గౌరవ రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు వరంగల్ ఉమ్మడి జిల్లా మంత్రి శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారికి, గౌరవ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యురాలు కొండ సురేఖ గారికి, గౌరవ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారికి, గౌరవ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారికి,గౌరవ శాసన మండలి సభ్యులు శ్రీ బస్వరాజు సారయ్య గారికి, శ్రీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిగారికి, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులుగౌరవ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారికి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు గౌరవ శ్రీ కడియం శ్రీహరి గారికి, పరకాల శాసన సభ్యులు గౌరవ శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి, వర్ధన్నపేట శాసన సభ్యులు గౌరవ శ్రీ కె.ఆర్. నాగరాజు గారికి, ధన్యవాదాలు తెలుపుతున్నాను.అమృత 2.ఓ పథకం ద్వారా వరంగల్ నగరానికి 551 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి.ఈ నిధులతో రానున్న 20 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా తాగు నీటి సరఫరా పనులు 24/7 నీటి సరఫరా పనులకు డి.పి.ఆర్.లు సిద్ధమవుతున్నాయి. వరంగల్ నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. నగరంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏళ్ల అవసరాలు ముందే గుర్తించి పనులు చేపట్టేందుకు నిర్ణయించడం జరిగింది.ఈ పనులు పూర్తయితే వరంగల్ నగర ప్రజలకు రోజు తాగునీటి సరఫరా, వ్యాపార వాణిజ్య కనెక్షన్లకు ప్రతిరోజు నీటి సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారు నగర అభివృద్ధి పథకం కింద వరంగల్ మహా నగర పాలక సంస్థకు ప్రతిపాదనలు పంపిన తదుపరి 50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలియజేస్తున్నాను. ఈ 50 కోట్ల రూపాయల నిధులతో నగరానికి బహులార్థకంగా ఉపయోగపడే పనులు ప్రతిపాదించడం జరుగుతోంది.వరంగల్ మహా నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి అడుగులు పడ్డాయి. 66 డివిజన్లలో ఇళ్ల వద్దనే తడి పొడి చెత్తను వేరు చేసేందుకు 198 మంది వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నాం. విరు ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్త సేకరణ పై ప్రజల్లో అవగాహన కల్పించి చెత్త సేకరణకు తోడ్పడుతారు. ఈరోజు కౌన్సిల్ లో దిన్ని లాంచనంగా ప్రారంబించుకుంటున్నాం. అదేవిధంగా చెత్త శుద్ధికరణకు ముందడుగు వేస్తున్నాం. 100 . సామర్థ్యం గల బయోమిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు %పద్ధతిలో టెండర్లు పిలవడం జరిగింది. 100 %ూా.ణ%. చెత్తను శుద్ధి పరిచేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడతాయి. నగరంలోని ప్రధాన రోడ్లు కూడల్లులో చెత్త తరలింపుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది. ఇంటింటికి చెత్త సేకరణ చేసే స్వచ్ఛ ఆటోలకు రూట్ ఆప్టిమైసేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా చెత్త వాహనాల పనితీరును పరిశీలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశాం అని తెలియజేస్తున్నాను. నగరంలో చెత్త వేసే ప్రదేశాలు లకు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టడం



జరిగింది.వరంగల్ మహానగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు అమలు చేశాం. దేశంలో శుభ్రత నగరాలుగా పేరుగాంచిన ఇండోర్, జైపూర్లను ఇటీవల మేయర్ కార్పొరేటర్ బృందం అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది. అక్కడ అమలు చేస్తున్న విధానాలను పరిశీలన చేయడం జరిగింది. ఇండోర్ సిటీలో అమలవుతున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానాలను వరంగల్లో కూడా అమలు చేయడం జరుగుతోంది.వరదల వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లో అత్యవసర పనుల నిమిత్తం ప్రతి డివిజన్ కు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడానికి ఈ సందర్భంగా కౌన్సిల్లో ప్రతిపాదిస్తున్నాను.ఇటీవల భారీ వర్షాల కారణంగా నగరంలో వరద ముంపులో చిక్కుకున్న ప్రజలను రక్షించడంతోపాటు వారి సహాయార్థం విస్తృత సేవలు అందించేందుకు సహకరించిన గౌరవ రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదా య శాఖామాత్యులు గౌరవ శ్రీమతి కొండ సురేఖ గారికి గౌరవ పార్లమెం టు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారికి, గౌరవ శాసన మండలి సభ్యులు శ్రీ బస్వరాజు సారయ్య గారికి, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు గౌరవ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారికి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు గౌరవ శ్రీ కడియం శ్రీహరి గారికి, పరకాల శాసన సభ్యులు గౌరవ శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి, వర్ధన్నపేట శాసన సభ్యులు గౌరవ శ్రీ కె.ఆర్. నాగరాజు గారికి, గౌరవ బల్దియా కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ గారికి, గౌరవ డిప్యూటీ మేయర్ గారికి, గౌరవ కార్పొరేటర్లు మరియు అధికారులందరికీ గౌరవ కార్పోటర్లకు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అందుకు కృషి చేసిన జిడబ్ల్యుఎంసి కమిషనర్ శ్రీమతి చాహత్ బాజ్పాయ్ గారికి, బల్దియాలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బందికి, ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులకు అభినందనలు.

వరద ముంపు లో విస్తృతమైన సేవలు అందించిన పారిశుద్ధ్య సిబ్బందికి, డ్రైవర్లకు ప్రోత్సాహకంగా వెయ్యి రూపాయల చొప్పున అందజేయడం జరిగింది.హార్టికల్చర్ విభాగంలో పనిచేసే సిబ్బంది గెజిట్ నోటిఫికేషన్ ప్రకారంగా మలేరియా విభాగ సిబ్బందికి పెంచిన విధంగా చెల్లించడం జరుగుతుందని, జవాన్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారికి కూడా స్కిల్డ్ లేబర్ కింద కౌన్సిల్ ద్వారా అప్రూవల్ తీసుకుని ప్రభుత్వ నిబందనల ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుంది. బల్దియాకు చెందిన భారీ (హెవీ వెహికిల్స్) వాహనాలు నడిపే సిబ్బందికి వేతనాలు పెంచడం జరుగుతుంది. వర్షాకాలంలో సిబ్బందికి రెయిన్ కోట్ లు అందించడం, చలికాలంలో స్వెట్టర్ లు (చలికోట్లు), వేసవి కాలంలో టోపీలు అందిస్తున్నా%, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది రక్షణ కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు (పి.పి.ఈ కిట్లు) క్రమం తప్పకుండా అందజేస్తున్నాము. చలికాలం మొదలైనందున త్వరలో స్వెటర్లు అందజేస్తాము.60 సం.లు పైబడి అనారోగ్యానికి గురైన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మెడికల్ గ్రౌండ్స్ పై వారి స్వీయ ఆమోదం మేరకు వారి కుటుంబీకులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగంలోకి తీసుకోవడం జరుగుతోంది.విధి నిర్వాహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు కార్పొరేషన్ తరఫున చేయూత అందిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వం తరపు నుండి కూడ నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి లేఖ రాశామని తెలియజేస్తున్నాను. పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కార్పొరేట్ ఆసుపత్రులతో సమన్వయం చేసుకుంటూ అన్నిరకాల పరీక్షలు నిర్వహించడంతో పాటు మల్టీస్పెషాలిటీ ఆసుపత్రుల సహకారంతో పారిశుధ్య సిబ్బందికి సంపూర్ణ వైద్య శిబిరాలు ఏర్పాట్లు చేయనున్నాం.సాస్కి( స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ ) పథకం లో భాగం గా మిలియన్ ప్లస్ సిటీస్ లో హైదరాబాద్, వరంగల్ నగరాలు ఎంపికైనాయని, రూ 300 కోట్లుప్రభుత్వం నుండి వచ్చే అవకాశం ఉన్నందున, ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు . చారిత్రాత్మక నేపధ్యం కలిగిన వరంగల్ నగరం లో పురాతత్వ విధానాలను ప్రోత్సహించి అభివృద్ధి చేయాలని, నైబర్ హుడ్ ప్రణాళిక అంశం లో పాదచారులు నడిచే మార్గాలను అభివృద్ధి చేయడం, మౌలిక వసతులను కల్పించడం, ప్రజలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టడం తో పాటు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పార్కుల అభివృద్ధి, ఓపెన్ స్పేస్ లను అభివృద్ధి చేయడం స్పాంజ్ పార్క్ ఏర్పాటు, సిటీ గ్రీన్ కార్యక్రమం లో భాగం గా నగరం లో 50 ఎకరాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం తో పాటు నగరం లోగల చారిత్రాత్మక (పురాతన) బావులను పునరుద్ధరించే అంశాలతో బల్దియా పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు పథకం అమలయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం.లిశాసనమండలి సభ్యులు మాట్లాడుతూ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ తర్వాత రెండో అతి పెద్ద నగరం గా వరంగల్ కు ప్రాధాన్యం ఇచ్చి ఇతోధికం గా నిధులు మంజూరు చేస్తున్నారని కానీ అధికారుల తీరు బాగాలేదని విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం బాధాకరం.అని గ్రీవెన్స్ లో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి నోచుకోకపోవడం సరి కాదని, టౌన్ ప్లానింగ్ అధికారులు తమ పని తీరు లో మార్పు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ప్రజల సమస్యల పరిష్కారానికి లేఖలు రాస్తే స్పందన కరువైందని, సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న తనకు ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని మంత్రుల స్థాయి లో వేగం గా అనుమతులు పొందుతున్న నగరం లో అనుమతులకు అడ్డంకులు ఎదురవుతున్నాయని అన్నారు. వరంగల్ (పశ్చిమ)నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ కు సంబంధించి గత 10 సం.లకు ప్రస్తుత 2 సం.లలో జరిగింది గమనించాలని ఎవరికైన అనుమానాలు ఉంటే తీసుకెళ్లి.చూపించడానికి సిద్ధం అని ,నగరం లో వరదలు వచ్చాయని 24 గంటల్లో ముఖ్యమంత్రినీ తీసుకు వచ్చి ఇంటికి రూ.15 వేలు ఇవ్వడానికి చర్యలు తీసుకున్నాం,సోమవారం నుండి అట్టి డబ్బు అకౌంట్ లో జమ అవుతాయని, వరదలు వచ్చినపుడు వాగ్దానాలు ఇచ్చి ఎగ్గొట్ట లేదని ఆర్థిక పరిస్థితి ఆశాజనకం గా లేకున్న నగర అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నామని, ఎయిర్పోర్ట్ కు సైతం భూసేకరణ పూర్తి కావడం జరిగిందని ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా డి పి ఆర్ సిద్ధం అయ్యి త్వరలో టెండర్ దశకు వెళ్లనుందని స్వల్ప కాలం లోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదలు కానున్నాయని అన్నారు. ఎయిర్ పోర్ట్ కు తక్షణ అవసరం కింద భూ సేకరణకు రూ.208 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని,ఇందుకోసం నగరానికి చెందిన ఎం పి,ఎం ఎల్ ఏ లు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి డిల్లి వెళ్ళి మంత్రిని కలిశామని గుర్తు చేశారు.పార్టీలకు అతీతం గా తాము డివిజన్ ల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని అన్ని పార్టీల కార్పొరేటర్లు సమన్వయం తో నగరాభివృద్ధికి కలిసి పని చేయాలని, అభివృద్ధి పనులను ఒక దాని తర్వాత మరొకటి చేసుకుంటూ వస్తున్నామని ఇది నిరంతర ప్రక్రియ అనిఅన్నారు. మూతబడి విజయ డైరీ నీ ఇటీవల మంత్రి గారిని తీసుకువచ్చి వారిచే ప్రారంభింపజేశామని దానికి రూ.28 కోట్లు కు మంజూరు తీసుకోవడం జరుగుతుందని, గతంలో డివిజన్ అభివృద్ధి కి రూ.50 లక్షలు ఇచ్చేవారని ప్రస్తుతం రూ. 2-3 కోట్లు ఇస్తున్నామని గతం లో కేటాయించిన స్మార్ట్ సిటీ నిధులను సమర్థవంతం గా వినియోగించుకోవడం వల్ల వెనక్కి వెళ్ళాయని వడ్డేపల్లి చుట్టూ ఉన్న రోడ్లు స్మశాన వాటికలు హాస్పిటల్ లు ను రెండు సం.ల్లో కట్టించామని కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని .ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని కేవలం నోటీసులకు పరిమితం అయ్యారని వారి వల్ల కార్పొరేషన్ కు నష్టం వాటిల్లుతుందని అసహనం వ్యక్తం చేశారు.వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ ఓపెన్ ప్లాట్ ఓనర్ లకు నోటీసులు ఇచ్చి నీరు నిలవకుండా చూడాలని, తద్వారా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని,రాష్ట్ర ప్రభుత్వం హాం (%నూవీ)ఎఎతీఅఎాాఅఅబఊఎ వీశీఎవశ్రీ%) రోడ్లను అభివృద్ధి చేసే కార్యక్రమాలను ముఖ్యమంత్రి తీసుకురావడం జరిగిందని వారికి వరంగల్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు కాంట్రాక్టర్లు ఆర్థిక మాంద్యం తో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారికి బ్యాంకు లోన్లు ఇచ్చే విధం గా తీసుకువచ్చారని,వడ్డేపల్లి చర్చ్ వద్ద గల పాత రోడ్డు ను( గొలుసుకట్టు) తండా కు అనుసంధానించేలా చూడాలని తన నియోజక వర్గ పరిధి లో కొంత మంది కాంట్రాక్టర్లు పనులు.చేయకుండా పెండింగ్ లో ఉంచారని వారికి నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ముంతా తుఫాను వల్ల 55,56 డివిజన్ లతో పాటు 57 వ డివిజన్ సమ్మయ్య నగర్ ప్రాతం తీవ్ర ప్రభావానికి గురికావడం జరిగిందని తీవ్ర నష్టం జరిగిందని సుమారు 150 - 200 కార్లు ప్రవాహంలో కొట్టుకుపోయాయని, అక్కడ స్థానికం గా గ్రిల్స్ ఏర్పాటు సరిగా లేదని ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఇంజనీరింగ్ అధికారులను నియమించి సమన్వయం చేసేలా చూడాలని వడ్డేపల్లి చెరువు నుండి వచ్చే వరద నీరు వెళ్ళిపోవడానికి శాశ్వత పరిష్కారం చూపాలని ఇంత కంటే ఎక్కువ వరద నీరు వచ్చిన తట్టుకునేలా సైడ్ వాల్ లు నిర్మించాలని, మేడారం జాతర సందర్భం గా 3 వ డివిజన్ నుండి ఆరేపల్లి వరకు ఉన్న రోడ్డు ను పూర్తి చేసి ఆరేపల్లి వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతం లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.

నగరంలోకుక్క లు కోతుల సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని, కోతుల సమస్య పరిష్కారానికి ఇటీవల టెండర్ పిలిచి ఒక్కో కోతిని పట్టుకోవడానికి రూ.520 చెల్లించేలా ఖరారు చేశామని కమిషనర్ బాజ్ పాయి తెలిపారు. నగర వ్యాప్తం గా సుమారు 28 వేల వీధి కుక్కలు ఉన్నాయని బల్దియా నుండి అదనం గా మరో ఏ బి సి సెంటర్ ను ఏర్పాటు చేశాం కుక్కల సంతతి పెరగకుండా రేబిస్ వ్యాధి సంక్రమించకుండా వాటికి ఇంజెక్షన్లు ఇస్తున్నాం. ఇటీవల కోర్టు ఆదేశాల మేరకు జన సమూహ ప్రాంతాలైన హాస్పిటల్లు రైల్వే బస్ స్టేషన్ ప్రాంతాల్లో కుక్క లు లేకుండా ఊరి బయట షెల్టర్ లు ఏర్పాటు చేయాలని సూచించిందని ఇందుకోసం ఊరి బయట స్థలాలను అనేషించాల్సిన అవసరం ఉందని తెలిపారు.సమావేశ అనంతరం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించిన "మై జీ డబ్ల్యూ ఎం సి ఆప్" తో పాటు తడి పొడి చెత్తను వేరుగా అందించడానికి వీలుగా ప్రజల అవగాహన కోసం రూపొందించిన వాల్ పోస్టర్ ను మేయర్ శాసన సభ్యులు కమిషనర్ లు సంయుక్తం గా ఆవిష్కరించారుఈ సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ తో పాటు బల్దియా ఇంజనీరింగ్ శానిటేషన్ హార్టికల్టర్ టౌన్ ప్లానింగ్ విపత్తు ప్రతిస్పందన విభాగ ఉన్నతాధికారులతో పాటు ఎన్ పి డి సి ఎల్, పబ్లిక్ హెల్త్ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంట్రోల్ రూమ్,మీడియా సెంటర్ ను సందర్శించిన అబ్జర్వర్-సీతా లక్ష్మీ

అధికారులతో మాట్లాడుతూ
ఎప్పటికప్పుడు ఎన్నికలకు సంబంధించి
సమాచారాన్ని సేకరించలి-సీతా లక్ష్మీ





**నారాయణపేట, డిసంబర్,01(సమయం న్యూస్) :** కంట్రోల్ రూమ్,మీడియా సెంటర్ ను సందర్శించిన సాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మీ.గ్రామ పంచాయతీ ఎన్నికలసాధారణ పరిశీలకురాలు సీతా లక్ష్మీ కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మీడియా సెంటర్ యొక్క పనితీరును,కంట్రోల్ రూమ్ కంప్లైంట్ రిజిస్టర్ పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అధికారులకు అందించాలని అన్నారు. ప్రతిరోజు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్తలను పరిశీలించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు సంబంధించిన వార్తలను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు చెన్గోముల్

\- ఎస్సై భరత్ కుమార్ రెడ్డి



**పూడూర్ మండలం, డిసంబర్,01(సమయం న్యూస్):** మండల పరిధిలో సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తూ రెచ్చగొట్టే, ద్వేషపూరిత, వర్గ వైషమ్యాలను ప్రోత్సహించే వ్యాఖ్యలు, పోస్టులు, వీడి యోలు పెడుతున్న వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం చెన్గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు కాపాడడంలో సోషల్ మీడియా పాత్ర ఎంతో కీలకమని, అపోహలు, ఉద్రిక్తతలు సృష్టించే పోస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన హెచ్చరించారు.అదేవిధంగా వాట్సాప్ గ్రూపుల్లో ఇలాంటి పోస్టులను షేర్ చేసినా, అలాంటి గ్రూపుల అడ్మిన్ లపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై భరత్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజలందరూ శాంతి, సౌహార్దతను కాపాడేందుకు సహకరించాలని కోరారు.

# తెలంగాణ ఉద్యమంలో అమరుడైన పోలీస్ కిష్టయ్య విగ్రహానికి నివాళులు.



● పోచారం శ్రీనివాస్ రెడ్డి.

**బాన్సువాడ నవంబర్1( సమ యం న్యూస్) :** తెలంగాణ స్వరా ష్ట్ర ఉద్యమంలో అమరుడైన పోలీసు కిష్టయ్య వర్ధంతి సంద ర్భంగా కిష్టయ్య త్యాగాన్ని స్మరిం చుకుని ఈరోజు బాన్సువాడ పట్టణంలోని కిష్టయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పొచారం శ్రీనివాస రెడ్డి గారు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారుఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ ముదిరాజ్ సంఘం నాయకులు, బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ధర్మసాగర్ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**ధర్మ సాగర్ నవంబర్01( సమయం న్యూస్) :** ధర్మసాగర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్మసాగర్, రాపాకపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్న కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని, నిన్న ఆదివారం రోజున సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్, రిజర్వేషన్ల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో పెట్టారా అని ఎంపీడీవో అనిల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అతికించిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ రోల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో అనిల్ కుమార్ లతో కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లకు విడివిడిగా ఫైళ్ళను పెట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెట్టిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ జాబితాను పెట్టారా లేదా అని ఎంపీడీవో పర్యవేక్షించాలన్నారు. హెల్ప్ డెస్కుల ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు కావాల్సిన సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ సదానందం, ఎంపీవో సయ్యద్ అఫ్జల్ , రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# మహిళ స్వయం సహాయక సంఘాలకు మరో 449 అద్దె బస్సుల కొనుగోలుకు సిద్ధం!

**హైదరాబాద్:డిసెంబర్ 01( సమయం న్యూస్) :**తెలంగాణలో ఆర్టీసీకి అద్దె బస్సులను సమకూర్చడం ద్వారా మహిళా స్వయం సహాక సంఘాలకు ఆర్థికంగా పంట పండింది మొదటి నెలలో రూ" కోటికి పైగా ఆదాయం సమకూర్చింది, దీంతో మహిళా సంఘాలు బస్సులను కొనుగోలు చేసి వాటిని ఆర్టీసీకి ఇచ్చి అద్దె పొందేలా ప్రభుత్వం మహిళా శక్తి పథకాన్ని రూపొందించింది.... దీనికోసం ఆ సంఘాలకు రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సెర్ఫ్, పొదుపు నిధులను సమకూర్చింది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లాంఛనంగా ప్రారంభించా రు. మే 20 నుంచి మహిళా సంఘాల కు చెందిన మొత్తం 154 బస్సులను నడుపుతున్నారు.

ఈ నేపథ్యంలోనే తాజాగా సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి నాగిరెడ్డికి ఒక లేఖ రాశారు. మహిళా సమైక్యల ద్వారా నిర్వహించేందుకు వీలుగా మరో449 అద్దె బస్సుల కొనుగోలుకు సిద్ధంగా ఉన్నట్లు ఆమె ఆ లేఖలో పేర్కొన్నారు. అవసరమైన ప్రభుత్వ అనుమతులు మంజూరైన వెంటనే ఈ కొత్త బస్సులను ఆర్టీసీకి అప్పగిస్తామని ఆమె వెల్లడించారు.

# ఏసిబి అధికారి ముసుగులో వసూళ్ళకు పాల్పడుతున్న ముఠాలోని ఐదుగురి సభ్యుల అరెస్టు



**హన్మకొండ నవంబర్1( సమయం న్యూస్)** ఏసిబి డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్ళకు పాల్పడుతున్న ఘరానా నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా, మరో ముగ్గురు నిందితులు పరారీలో వున్నారు. ఈ ముఠా స భ్యుల నుండి పోలీసులు ఐదు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకు న్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితు డు రాచంపల్లి శ్రీనివాస్ అలియాస్ మంగళ శ్రీను అలి యాస్ వాసు, వయస్సు 45 సం.లు, వేలమద్ది గ్రామం, నల్లమాడ మండలం, సత్యసాయి పుట్టపర్తి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, 2. నవీన్ JR, హారోహల్లీ తాలుకా, రాంనగర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం, 3. మంగళ రవీందర్, యశ్వంతపూర్, బెంగుళూర్, కర్ణాటక, 4. మురళి, బెంగు ళూరు, కర్ణాటక రాష్ట్రం, 5. N. ప్రసన్న, బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించగా, ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో వున్నారు. ఈ అరెస్టుకు సంబందించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ శాఖలలో ఉన్నత పదవులో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులతో పాటు పదవీవిరమణకి దగ్గరలో ఉ న్న ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకోని వారికి ఏసిబి డి.ఎస్పీనంటూ ఫోన్ చేసి “మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు నుండి బయటపడాలంటే డబ్బులు ఇవాల్సి వుంటుంది” అని బెదింపులకు పాల్పడి సులభంగా డబ్బు సంపాదించా లకున్నాడు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఎసిబి డీ. ఎస్పీ నంటూ బెదిరించి సుమారు 9 లక్షల 96 వేల రూపాయలను వివిధ మార్గాల్లో దోచేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగిం చుకోని ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ను మరి యు అతనికి సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు. ప్రధాన నిందితుడున శ్రీనివాసులును పోలీసులు విచారిం చగా, నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉ ద్దేశ్యంతో 2002 సంవత్సరంలో మొదట ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలకు శ్రీకారం చూట్టాడు. మరో కొద్ది రోజులు నిందితుడు నకిలీ పోలీస్ అధికారిగా అవతార మెత్తి రాయలసీమ ప్రాంతములో జరిగిన పలు దొంగతనాల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యులను టార్గెట్ గా చేసుకొని వారి వద్ద దొంగ సొత్తు దాచి ఉంచారని బెదిరించి వారి నుండి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడటంతో సుమారు 50 కేసుల్లో నిందితు డుని పోలీసులు అరెస్టు చేసి జైలు తరలించారు. జైలులో నిందితుడు తన వ్యవహర శైలిని మార్చుకోకుండ జైలు నుండి విడుదలైన అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగు ళూరు, రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచిం గ్లకు పాల్పడటం తో పోలీసులు మరోమారు నిందితుడి అరెస్టు చేసి జైలుకు తరలించారు . నిందితుడు జైలు నుండి విడుదలైన అనంతరం మళ్ళీ సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంగా నకిలీ ఎసిబి డీ.ఎస్పీగా అవతా రం ఎత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడుతూ ఇప్పటివరకు ఇతనిపై మొత్తం 19 కేసులు నమోదు అయి సుమారు రూ 50 లక్షలు పైగా దోపిడీకి పాల్పడగా , ఇందులో తెలంగాణ రాష్ట్రంలో 09 నేరాలు, ఆంధ్ర రాష్ట్రంలో 10 నేరాలకు పాల్పడ్డాడు. ఇందులో 8 కేసుల్లో అరెస్ట్ కాగా, మిగిలిన 11కేసుల్లో వరంగల్ కమిషనరేట్ పరిధిలో మిల్స్ కాలనీతో పాటు 2021లో స్టేషన్ ఘన్పూర్ అలాగే కరీంనగర్, హైదరాబాద్, రాచకొండ, రామగుండం, వికారాబాద్, జగిత్యాల, వనపర్తి లతో పాటు ఆంధ్రలోని కర్నూల్ జిల్లాలో జరిగిన 02 నేరాలలో అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు . ఈ విధంగా బెదిరింపులకు పాల్పడుతూ దోచేసిన డబ్బును నిందితుడు ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసి విచారణలో వున్న మిగితా నిందితులతో పాటు, ప్రస్తుతం పరారీలో వున్న నిందితులతో కలసి ఆన్లైన్ బెట్టింగ్ మరియు గోవాలో కాసినో లలో జూదం ఆడటంతో పాటు గోవా, బెంగుళూరు ప్రాంతాల్లో వ్యభిచార గృహాల్లో ఖర్చు చేసేవాడని పోలీసుల విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఘరానా మోసగాడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి డి.కవిత గారిని, వరంగల్ ఎసిపి ఎన్. శుబం ప్రకాష్ ఐపిఎస్, టాస్కోర్స్ ఎసిపి ఏ. మధుసూదన్ మరియు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు ఎల్. పవన్ కుమార్, కె. శ్రీధర్, ఎల్. మంగిలాల్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి. రమేష్ మరియు ఎస్.ఐ లు ఎస్. మహేష్, ఎం. సురేష్ లను మరియు టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పి.ఎస్. సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు.



# రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీ ప్రారంభం

**ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**హైదరాబాద్ డిసెంబర్1( సమయం న్యూస్) :** ప్రపంచంలోని అత్యుత్తమ యూనివర్సిటీల సాంకేతిక సహకారంతో మరో రెండు నెలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేస్తున్న ఇంజనీర్లు, చదువులు పూర్తి చేస్తున్న విద్యార్థులకు దీని ద్వారా నూతన నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తామని తెలిపారు. సోమవారం నాడు ఆయన కోవాసెంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు. ప్రస్తుతం 500 మంది ఇంజనీర్లు పనిచేస్తున్న కోవాసెంట్ మరో రెండేళ్లలో 3000 మంది ప్రతిభావంతులను ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని శ్రీధర్ బాబు చెప్పారు. ఏఐ సాంకేతిక దూకుడుతో కోడింగ్ లో ఉన్నవారు ఇతర ప్లాట్ ఫారాల్లో పనిచేస్తున్న వారు నైపుణ్యాలను పెంచుకోక తప్పని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. వారందరికి ఏఐ యూనివర్సిటీ ద్వారా రీస్కిల్, అప్ స్కిల్స్ అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కోవాసెంట్ ఛైర్మన్ సి.వి. సుబ్రమణ్యంను ప్రత్యేకంగా ప్రశంసించారు. 18 మంది ఉద్యోగులతో దశాబ్దాల క్రితం సిగ్నిటీ పేరుతో సాఫ్ట్ వేర్ కంపెనీని ప్రారంభించిన ఆయన ఇవ్వాళ వేల మంది సిబ్బందితో ప్రపంచస్థాయి సంస్థగా కోవాసెంట్ ను తీర్చిదిద్దారని శ్రీధర్ బాబు చెప్పారు. టెక్నాలజీ అంటే సిలికాన్ వ్యాలీ, ప్రపంచ ప్రొడక్షన్ సెంటర్ గా చైనాలోని షెంజెన్, క్రమశిక్షణ, సుపరిపాలన కలిగిన దేశంగా సింగపూర్ ల గురించి చెబ్తారని, ఈ మూడు లక్షణాలు కలగలిసిన నగరంగా హైదరాబాద్ రూపొందుతోందని తెలిపారు. ‘అత్యధిక సంఖ్యలో గ్లోబల్ సామర్థ్య కేంద్రాలున్న నగరంగా అగ్రస్థానంలో నిల్చింది. ప్రపంచంలోని దిగ్గజ బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలు జిసిసిల ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నాయి. ఇది అత్యంత గర్వించదగ్గ అంశం. లైఫ్ సెన్సెస్ రంగంలో గణనీయ ప్రగతిని సాధించాం. దేశంలో తయారయ్యే వ్యాక్సిన్లలో మూడో వంతు ఇక్కడే తయారవుతున్నాయి. హెల్త్ కేర్ ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. ఇటువంటి ఎకోసిస్టం మరెక్కడా కనిపించదు’. తమ ప్రభుత్వ దృఢ సంకల్పం వల్ల ఇవన్నీ సాధ్యమయ్యాయని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. సమావేశంలో కోవాసెంట్ ఛైర్మన్ సుబ్రమణ్యం, ఐటీ, ఇండస్ట్రీస్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, యుకె డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ వయన్ ఓవేన్ (Gareth Wynn Owen)లు పాల్గొన్నారు.



# బిజెపి నుండి కాంగ్రెస్‌లోకి..

**బాన్సువాడ నవంబర్01( సమయం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి గారి అధ్వర్యంలో బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు వర్ని మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి ముష్టిగొల్ల పల్లవి మోహన్ గారు బాన్సువాడ లోని నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోచారం భాస్కర్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన శ్రీమతి నరేడ్ల మమత బాలు గారికి మద్దతుగా ఈరోజు సర్పంచ్ నామినేషన్ ఉపసరించుకొని పోచారం భాస్కర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సంధర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన పోచారం భాస్కర్ రెడ్డి గారు పాల్గొన్న వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు

# డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం డిప్యూటీ మేయర్‌కు విజ్ఞప్తి...

**హైదరాబాద్, డిసెంబర్ 1 ( సమయం న్యూస్).** బాగ్‌లింగంపల్లి శ్యామ్ ప్రసాద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. శ్యామ్ ప్రసాద్ నగర్‌లో సుమారు 30 ఏళ్లుగా ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని వందలాది కుటుంబాలు నివసిస్తున్నాయని వారు వివరించారు. గత దశాబ్దాలుగా పలువురు ప్రజాప్రతినిధులు పక్కా ఇళ్లు అందజేస్తామని హామీలు ఇచ్చినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేవని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాల భవిష్యత్తు కోసం ఎన్నో కష్టాలు పడుతున్నప్పటికీ ప్రభుత్వ సహాయం అందకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తున్నదని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, శ్యామ్ ప్రసాద్ నగర్‌లోనే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలేని పక్షంలో ప్రభుత్వం తరఫున ఇతర అనుకూల ప్రదేశంలో డబుల్ బెడ్‌రూం గృహాలు కట్టించి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# “ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు”

- ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా,
- భద్రత ఏర్పాట్లను పటిష్టంగా అమలు చేయడం జరిగింది
- జోగులాంబ జోన్—07 డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్

**మక్తల్ మున్సిపల్,(మం)డిసెంబర్,01(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా, మక్తల్ పట్టణ కేంద్రంలో సోమవారం జరిగిన “ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు” కార్యక్రమంలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి విచ్చేసిన సందర్భంగా, పట్టణంలో భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా అమలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జోగులాంబ జోన్ -07 డిఐజి ఎల్.ఎస్. చౌహాన్, ఐపీఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ లు పోలీసు అధికారులకు అవసరమైన భద్రత పరమైన సూచనలు






అందించారు.సీఎం పర్యటన సందర్భంగా ప్రధాన రహదారులు, పబ్లిక్ మీటింగ్ స్థలం, హెలిప్యాడ్, పడమటి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద పార్కింగ్ ప్రాంతాలు మొత్తం పోలీసు బందోబస్తుతో నిఘా ఏర్పాటు చేయబడింది అని ట్రాఫిక్ నియంత్రణ, జన సమూహ నిర్వహణ, వ్యూహాత్మక బందోబస్తు వంటి అంశాలను ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించారు. సీఎం బందోబస్తు ప్రశాంతంగా మూసింది అని తెలిపారు.

# వన్డేలే నా ఫ్యూచర్..

## టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదు

### విరాట్ కోహ్లీ కీలక వ్యాఖ్యలు




దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో మొదలుపెట్టాడు. వన్డే కెరీర్ లో కోహ్లీకిది 52వ సెంచరీ. మ్యాచ్ తర్వాత, అతను టెస్ట్ క్రికెట్‌లోకి తిరిగి వస్తాడా? అని గత కొంతకాలం నుంచి అడుగుతున్న ప్రశ్నకు సమాధానం చెప్పాడు. తొలి వన్డేలో 135 పరుగులు చేసి, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచిన తర్వాత, కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెడుతున్నానని స్పష్టం చేశాడు. "ఇది ఇలాగే ఉండబోతోంది, నేను ఒకే ఫార్మాట్ ఆడుతున్నాను" అని కోహ్లీ చేసిన ఈ ప్రకటన రన్ మేషిన్ ఫ్యూచర్ ప్లాన్ ఏంటన్నది తేలిపోయింది. రాంచీలో జరిగిన తొలి మ్యాచ్‌లో కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగులు చేసి తన 52వ వన్డే సెంచరీని పూర్తి చేసుకున్నాడు. తద్వారా ఇప్పటికీ వైట్ బాల్ కింగ్ తానేనని మరోసారి నిరూపించాడు. అతని ఇన్నింగ్స్ భారత్‌ను పటిష్ట స్థితికి వెళ్లడంతో పాటు ఉత్కంఠపోరులో విజయాన్ని అందించింది. మ్యాచ్ అనంతరం జరిగిన కార్యక్రమంలో టెస్ట్ క్రికెట్‌లోకి మళ్లీ వస్తారా అని ప్రశ్నించగా, కోహ్లీ ఏమాత్రం సంకోచించకుండా, ఇప్పుడు తన శరీరం, మనసు అవసరాలను అర్థం చేసుకున్నానని, ప్రస్తుతం ఒకటి కంటే ఎక్కువ ఫార్మాట్‌లు ఆడటం సాధ్యం కాదని స్పష్టం చేశాడు. టెస్టుల్లో కం బ్యాక్ ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పేశాడు.కొద్ది రోజుల క్రితం, బీసిసిఐ కొంతమంది అనుభవజ్ఞులైన ఆటగాళ్లను తిరిగి టెస్ట్ జట్టులోకి తిరిగి తీసుకురావాలని యోచిస్తోందని వార్తలు వచ్చాయి. ఇందులో కోహ్లీ, రోహిత్ పేర్లు ఉన్నాయి. 37 ఏళ్ల వయసులో కోహ్లీ మునుపటిలా అన్ని ఫార్మాట్లలో కొనసాగలేనని భావిస్తున్నాడు. మ్యాచ్‌కు ఒక రోజు ముందు తాను పూర్తిగా విశ్రాంతి తీసుకున్నానని, తద్వారా ఎనర్జీ నిలుపుకున్నానని చెప్పాడు. తన మనస్సు చురుకుగా ఉన్నంత వరకు, శరీరం ఫిట్‌గా ఉన్నంత వరకు, ఆట మరింత సులభం అనిపిస్తుందని" కోహ్లీ పేర్కొన్నాడు. పిచ్ ప్రారంభంలో బ్యాటింగ్‌కు ఈజీ అనిపించిందని, కానీ తర్వాత నెమ్మదించింది. అటువంటి పరిస్థితిలో, అవగాహన, షాట్ సెలక్షన్, అనుభవం చాలా ఉపయోగపడ్డాయి. ప్రాక్టీస్‌పై నమ్మకం ఉంచనని, తన మానసిక బలం, ఆటపై ఉన్న ఇష్టం, డెడికేషన్‌పై నమ్మకం ఉంచుతానని' కోహ్లీ స్పష్టం చేశాడు. తాను కేవలం వన్డేలు మాత్రమే ఆడాలని భావిస్తున్నట్లు కోహ్లీ స్వయంగా ప్రకటించాడు. అంటే 2027 వన్డే వరల్డ్ కప్ కోసం ఒక్క ఫార్మాట్లోనే కొనసాగుతున్నట్లు ఇండైరెక్టుగా కోహ్లీ చెప్పకనే చెప్పేశాడు. దాంతో వన్డే వరల్డ్ కప్ వరకు కోహ్లీ ఆడతాడా అనే ఊహాగానాలకు చెక్ పెట్టాడు.కోహ్లీ ఇదే ఫిట్ నెస్ మెయింటైన్ చేస్తే ఈజీగా మరో మూడేళ్లు క్రికెట్ ఆటగలడు. అందులోనూ కేవలం ఒకే ఫార్మాట్లో ఆడుతున్నందున అంతగా ఒత్తిడి, అలసట సైతం అనిపించవు. మధ్యలో ఏడాదికి రెండు నెలలపాటు ఐపీఎల్ సీజన్ తో బిజీగా ఉంటాడు. కనుక వచ్చే వరల్డ్ కప్ కోహ్లీ లక్ష్యమని తేలిపోయింది. తొలి వన్డేలో రోహిత్ శర్మతో కలిసి 135 పరుగుల శతక భాగస్వామ్యం భారత ఇన్నింగ్స్ ను నిలబెట్టింది. కోహ్లీ సెంచరీ అయితే మరో లెవల్ అనిపించింది.

## విరాట్ సెంచరీకి రోహిత్ సెలబ్రేషన్స్




సౌతాఫ్రికాతో తొలి వన్డేలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెంచరీ కదం తొక్కాడు. ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడుతూ రాంచీ స్టేడియంలో బౌండరీల వర్షం కురిపించాడు. మళ్లీ పాత విరాట్‌ను గుర్తుచేస్తూ, 120 బంతుల్లోనే 135 పరుగులు చేసి క్లాస్ శాశ్వతం అని చాటిచెప్పాడు. విరాట్ సెంచరీ మార్క్ అందుకోగానే బెబ్బులిలా గర్జిస్తూ మైదానంలో సంబరాలు చేసుకున్నాడు. ఈ క్రమంలో విరాట్ సెంచరీని రోహిత్ శర్మ సెలబ్రేట్ చేసుకున్న తీరు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.99 పరుగుల వద్ద విరాట్ ఫోర్ బాది సెంచరీ పూర్తి చేశాడు. దీంతో విరాట్ స్టేడియంలో సంబరాలు చేసుకుంటే, సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ డ్రెస్సింగ్ రూమ్‌లో సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ సమయంలో రోహిత్ తన శైలికి భిన్నంగా కాస్త అగ్రెసివ్ మోడ్‌లో కనిపించాడు. విరాట్ సెంచరీ చేయగానే లేచి నిలబడి చప్పట్లు కొడుతూ 'మాస్' లెవెల్‌లో రోహిత్ సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. తమ ఫామ్, ఫిట్‌నెస్‌పై సందేహాలు వ్యక్తం చేస్తున్న వాళ్లకు కౌంటర్ ఇచ్చినట్లుగా రోహిత్ రియాక్షన్ ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.అయితే రో-కో ద్వయం ఇప్పుడు కేవలం వన్డేల్లోనే ఆడుతోంది. 2027 వరల్డ్‌కప్‌లో ఆడాలనే ఉద్దేశంతోనే ఈ ఇద్దరు స్టార్లు పూర్తి ఫిట్‌నెస్ మెయింటెన్ చేస్తున్నారు. అయితే కొంతకాలంగా ఈ ఇద్దరు ఎంత గొప్పగా ఆడినా, వరల్డ్‌కప్ నాటికి పరిస్థితులు మారతాయని, ఆ జట్టులో ఈ ఇద్దరూ ఉంటారని కచ్చితంగా చెప్పలేం అంటూ ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తొలి వన్డేలో రోహిత్, విరాట్ రాణించడంతో అభిమానులు ఫుల్ ఖుషీగా ఉన్నారు.

## అరుదైన ఘనతను సొంతం చేసుకున్న రో-కో జోడి

మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య రాంచి వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో.. టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో భారత్ 8 వికెట్ల నష్టానికి 349 పరుగులు సాధించింది. అయితే తుది జట్టులో చోటు దక్కించుకున్న రో-కో జోడి ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.రోహిత్ శర్మ-విరాట్ కోహ్లీ.. భారతదేశం తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జోడీగా చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో వీరు దిగ్గజ ఆటగాళ్లు సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ జోడీని అధిగమించారు. సచిన్-ద్రావిడ్ జోడి టీమిండియా తరుపున 391 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో బరిలోకి దిగారు. రాంచి మ్యాచ్‌లో బరిలోకి దిగడంతో రో-కో ద్వయం వీరి రికార్డును బ్రేక్ చేశారు. రోహిత్-కోహ్లీ తాజా మ్యాచ్‌తో కలిపి 392 అంతర్జాతీయ మ్యాచ్‌లో కలిసి బరిలోకి దిగారు. టీమిండియా తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన జోడీలు వీరే..

1. రోహిత్ శర్మ - విరాట్ కోహ్లీ - 392 మ్యాచ్‌లు
2. సచిన్ టెండూల్కర్ - రాహుల్ ద్రవిడ్ - 391 మ్యాచ్‌లు
3. రాహుల్ ద్రవిడ్ - సౌరవ్ గంగూలీ - 369 మ్యాచ్‌లు
4. సచిన్ టెండూల్కర్ - అనిల్ కుంబ్లే - 367 మ్యాచ్‌లు
5. సచిన్ టెండూల్కర్ - సౌరవ్ గంగూలీ - 341 మ్యాచ్‌లు
6. విరాట్ కోహ్లీ - రవీంద్ర జడేజా - 310 మ్యాచ్‌లు

## ముచ్చల్‌కు ముందే ప్రేమ వ్యవహారం




క్రికెటర్ స్మృతి మంధానా, బాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ వివాహం చివరి నిమిషంలో ఆగిపోవడం తెలిసిందే. త్వరలోనే వీరిద్దరూ పెళ్లి పీటలు ఎక్కుతారని పలాష్ తల్లి ఇటీవల మీడియాకు తెలిపారు. కానీ పలాష్ ముచ్చల్ ముందే ప్రేమ వ్యవహారం నడిపించాడని, మంధానాను మోసం చేశాడంటూ లవర్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. వాస్తవానికి పలాష్ ముచ్చల్, స్మృతి మంధానా నవంబర్ 23న వివాహం చేసుకోవాల్సి ఉంది. పెళ్లికి సంబంధించిన వేడుకలు రెండు, మూడు రోజులు ఘనంగా జరిగాయి. వారి హల్దీ, మెహందీ, సంగీత్ వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ అయ్యాయి. కానీ, అకస్మాత్తుగా వారి పెళ్లి వాయిదా పడిందనే వార్తలు వచ్చాయి. స్మృతి మంధాన తండ్రి ఆరోగ్యం అకస్మాత్తుగా క్షీణించింది. దీని కారణంగా, ఆయనను కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. స్మృతి తండ్రి ఆసుపత్రిలో ఉండటంతో, ఆ సమయంలో తాను పెళ్లి చేసుకోలేనంటూ మంధాన తన వివాహాన్ని వాయిదా వేసుకుందని సన్నిహితులు తెలిపారు. ఆ మరుసటి రోజే పలాష్ అస్వస్థతకు లోనయ్యాడని వార్తలు వచ్చాయి. ఇప్పుడు పెళ్లి వాయిదా పడిన తర్వాత పలాష్ ముచ్చల్ తొలిసారి బయట కనిపించాడు. మ్యూజిక్ డైరెక్టర్ పలాష్ ముచ్చల్ విమానాశ్రయంలో కనిపించాడు. అతను పూర్తి బ్లాక్ ఔట్ ఫిట్ లుక్ లో కనిపించాడు. పలాష్ బ్లాక్ షర్ట్, ప్యాంటు ధరించాడు. చేతిలో పుస్తకం, ఫోన్‌తో కనిపించాడు. పెళ్లి వాయిదా తరువాత తొలిసారి పలాష్ ముచ్చల్ కనిపించడంతో వీడియో చాలా వేగంగా వైరల్ అవుతోంది.స్మృతి మంధాన, పలాష్‌ల పెళ్లి వాయిదా పడిన తర్వాత, పలాష్ క్రికెటర్ స్మృతిని మోసం చేశాడని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. పలాష్ ప్రేమించిన అమ్మాయితో చాట్ చేసినట్లు కూడా వైరల్ అయింది. దీనిపై పలాష్, స్మృతి మంధానా గానీ ఇంకా స్పందించలేదు. పలాష్ కజిన్ పలాష్‌కు మద్దతు ఇచ్చింది. పలాష్ తల్లి సైతం వారి పెళ్లి గురించి అప్‌డేట్ ఇచ్చింది. హిందుస్థాన్ టైమ్స్‌తో మాట్లాడుతూ, స్మృతి తండ్రికి ఆరోగ్యం బాగాలేని కారణంగా పెళ్లిని వాయిదా వేయాలని పలాష్ మొదటగా చెప్పాడని ఆయన పలాష్ తల్లి అమితా తెలిపారు. స్మృతి మంధానకు తండ్రి అంటే చాలా ఇష్టమని, పలాష్ సైతం ఆయనను చాలా గౌరవిస్తాడని చెప్పారు. స్మృతితో ఉన్నట్లుగానే పలాష్‌తోనూ మంధాన తండ్రి ఎక్కువ సన్నిహితంగా ఉంటాడని తెలిపారు. స్మృతి, పలాష్‌ల పెళ్లి ఆగిపోయిందా, లేక వాయిదా వేశారా అనే విషయంపై ఇంకా క్లారిటీ లేదు. మంధాన కుటుంబం నుంచి పెళ్లి గురించి ఎలాంటి స్పందన లేదు. కానీ పలాష్ వైపు నుంచి మాత్రం వివాహ వేడుక త్వరలో జరుగుతుందని చెబుతున్నారు.

## గంభీర్, అగార్కర్‌తో బీసీసీఐ సమావేశం



రాంచీ వన్డేలో సౌతాఫ్రికాపై సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అద్భుతంగా రాణించారు. జట్టు భారీ స్కోర్ సాధించడంలో ఈ ఇద్దరు స్టార్లు బలమైన పునాది వేశారు. సొంతగడ్డపై టెస్టు సిరీస్ కోల్పోయిన పరిస్థితుల్లో, రో-కో టచ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. అయితే సీనియర్లు ఫామ్‌లోకి వచ్చిన నేపథ్యంలో భారత్ హెడ్ కోచ్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్‌తో బీసీసీఐ సడెన్‌గా మీటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. సౌతాఫ్రికాతో రెండో వన్డేకు ముందుగానే ఈ మీటింగ్ ఉండనున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.డిసెంబర్ 3న సౌతాఫ్రికాతో రెండో వన్డే జరగనుంది. ఈ మ్యాచ్ కంటే ముందే ఈ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ సమావేశానికి ఇటీవల నూతనంగా ఎన్నికైన బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ హాజరవుతారో లేదో ఇంకా క్లారిటీ రాలేదు. కానీ, బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా, జాయింట్ సెక్రటరీ ప్రభ్‌తేజ్ సింగ్, కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది.ఈ సమావేశంలో ముఖ్యంగా రోహిత్- కోహ్లీ భవిష్యత్ గురించే చర్చించే అవకాశం ఉంది. అక్టోబర్‌లో ఆస్ట్రేలియా సిరీస్, తాజాగా సౌతాఫ్రికాపై తొలి వన్డేలో రో-కో జోడీ రాణించింది. ఈ నేపథ్యంలో 2027 వన్డే వరల్డ్‌కప్ టోర్నీకి రోడ్ మ్యాప్, రోహిత్, కోహ్లీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే వచ్చే ఏడాది టీ20 వరల్డ్?కప్ టోర్నీ ఉండనుంది. దాంతోపాటు టీమ్‌ఇండియా ఇటీవల సౌతాఫ్రికాతో 2-0తో టెస్టు సిరీస్ ఓడడంపై రివ్యూ నిర్వహించే ఛాన్స్ ఉంది. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా, భవిష్యత్?లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రణాళికలపై కీలక సమావేశం జరగనుంది.అయితే విరాట్- రోహిత్ టచ్?లోకి రావడం, భారీ స్కోర్లు సాధిస్తున్న క్రమంలో గంభీర్, అగార్కర్‌తో బీసీసీఐ మీటింగ్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే ఈ ఇద్దరు టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడానికి గంభీరే కారణం అనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అభిమానుల్లోనూ ఈ సమావేశంపై ఆసక్తి ఏర్పడింది.

## క్రికెటర్ రిటైర్మెంట్‌పై వెనక్కి తగ్గొచ్చా?

టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఫార్మాట్-నిర్దిష్ట రిటైర్మెంట్ ప్రకటించినప్పుడు, భారత అభిమానులకు ఇది సహజమైన చర్యగా అనిపించింది, కానీ మే 2025 వచ్చేసరికి, ఇద్దరు దిగ్గజాలు టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకోవడంతో మొత్తం భారత క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. దీంతో టెస్ట్ అభిమానులు కోహ్లీ రిటైర్మెంట్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేయడంతో, ఒక ఆటగాడు ఎన్నిసార్లు అయినా రిటైర్మెంట్ తీసుకోవచ్చు. రిటైర్మెంట్, తిరిగి రావడానికి ఐసిసి ఎటువంటి పరిమితిని విధించలేదు. అంటే, ఆటగాడు కోరుకుంటే ఎన్నిసార్లు అయినా రిటైర్మెంట్ తీసుకోవచ్చు. ఎన్నిసార్లు అయినా జట్టులోకి తిరిగి రావచ్చు. ఆటగాడు తిరిగి వచ్చే పరిస్థితిలో తన బోర్డు, సెలెక్టర్ల నుండి అధికారిక అనుమతి తీసుకోవాలని ఐసిసి చెబుతోంది. ఆడాలా వద్దా అనేది పూర్తిగా కొత్త టీమ్ మేనేజ్‌మెంట్, క్రికెట్ బోర్డు చేతుల్లో మాత్రమే ఉంటుంది. రిటైర్మెంట్ ఎల్లప్పుడూ వయస్సు కారణంగా తీసుకోరు. దీని వెనుక చాలా కారణాలు ఉండవచ్చు - ఫిట్‌నెస్ తగ్గిపోవడం, పనితీరు ఒత్తిడి, జట్టులో స్థానం గురించి అనిశ్చితి, వ్యక్తిగత కారణాలు, నిరంతరం ఆడుతూ ఉండటం వల్ల కలిగే మానసిక అలసట, వివాదం లేదా విమర్శలకు దూరంగా ఉండటం. ఆటగాళ్ళు కొన్నిసార్లు భావోద్వేగాలలో కూడా నిర్ణయాలు తీసుకుంటారు, తరువాత పరిస్థితులు మారినప్పుడు తిరిగి రావడానికి మార్గం వెతుకుతారు. క్రికెట్ చరిత్రలో, ఆటగాళ్ళు పదేపదే రిటైర్మెంట్ తీసుకున్న, అన్నిసార్లు తిరిగి వచ్చిన అనేక ఉదాహరణలు ఉన్నాయి. షాహిద్ అఫ్రిది అత్యధిక సార్లు రిటైర్ అయిన ఆటగాడు. అఫ్రిది 2006లో టెస్ట్ క్రికెట్ వదిలేశాడు, ఆ తర్వాత కొన్ని నెలల్లో తిరిగి వచ్చాడు. 2011లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు, కానీ మళ్ళీ తిరిగి వచ్చాడు. అతని కెరీర్ రిటైర్మెంట్- రిటర్న్ కథలా ఉంది. మొహమ్మద్ అమీర్ 2020లో రిటైర్మెంట్ తీసుకుని 2024లో తిరిగి వచ్చాడు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అమీర్, టీ20 ప్రపంచ కప్ 2024 కోసం తిరిగి రావాలని ప్రకటించి మళ్ళీ చర్చల్లోకి వచ్చాడు. బెన్ స్టోక్స్ 2022లో వన్డేల నుంచి రిటైర్ అయ్యాడు, కాని 2023 ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్‌ను రక్షించడానికి మళ్ళీ వచ్చాడు. కెవిన్ పీటర్సన్ 2011లో వైట్ బాల్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. కొన్ని నెలల తర్వాత తిరిగి వచ్చాడు. ఆటగాడి తిరిగి రావడానికి ఎటువంటి ఆంక్షలు విధించలేదు. ఇది పూర్తిగా సెలెక్టర్లు, బోర్డు, ఆటగాడి ఇష్టతపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి, ఈ రోజు ఒక ఆటగాడు రిటైర్ అయితే, ఈ నిర్ణయం ఎల్లప్పుడూ అంతిమం కాదని అభిమానులు అర్థం చేసుకోవాలి, తిరిగి రావడానికి మార్గం ఎల్లప్పుడూ తెరిచే ఉంటుంది. దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌ను కోహ్లీ గొప్పగా ప్రారంభించాడు. టెస్టు క్రికెట్‌కు తిరిగి వస్తాడా అనే ప్రశ్నకు స్పష్టమైన ముగింపు పలికాడు. మొదటి వన్డేలో 135 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన తర్వాత, తాను ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌పై పూర్తి స్థాయిలో దృష్టి పెడతానని కోహ్లీ స్పష్టంగా చెప్పాడు. "ఇలానే ఉంటుంది, నేను ఒకే ఫార్మాట్‌లో ఆడుతున్నాను" అని కోహ్లీ ప్రకటన తన భవిష్యత్తు ప్రణాళికలను స్పష్టంగా వివరిస్తుంది.

## కోహ్లీ, రోహిత్‌ల అద్భుత ప్రదర్శనతోనే విజయం

### మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసలు

సీనియర్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల అద్భుత ప్రదర్శనతోనే తొలి వన్డేలో టీమిండియా విజయం సాధించిందని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అన్నాడు. కోహ్లీ, రోహిత్‌లు విఫలమై ఉంటే టీమిండియా ఓటమిపాలయ్యేదని తెలిపాడు. సౌతాఫ్రికాతో ఆదివారం జరిగిన తొలి వన్డేలో టీమిండియా 17 పరుగుల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే.ఈ మ్యాచ్‌లో టీమిండియా ఆదిలోనే ఓపెనర్ యశస్వి జైస్వాల్ వికెట్‌ను కోల్పోగా.. కోహ్లీ-రోహిత్ అద్భుతమైన భాగస్వామ్యంతో జట్టును ఆదుకున్నారు. రెండో వికెట్‌కు 136 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. కోహ్లీ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఈ ఇద్దరి అద్భుతమైన బ్యాటింగ్‌తో టీమిండియా 349 పరుగుల భారీ స్కోర్ నమోదు చేసింది.అనంతరం సౌతాఫ్రికా బ్యాటర్లు విజయం కోసం ఆఖరి వరకు పోరాడారు. కానీ కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా అద్భుత బౌలింగ్‌తో జట్టుకు విజయాన్నందించారు. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన మహమ్మద్ కైఫ్.. కోహ్లీ, రోహిత్ లేకుంటే టీమిండియా ఓటమిపాలయ్యేదని తెలిపాడు.విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ త్వరగా ఔటై ఉంటే తొలి వన్డేలో టీమిండియా ఓటమిపాలయ్యేది. కోహ్లీ, రోహిత్ రాణించకుంటే టీమిండియా భారీ స్కోర్ చేసేది కాదు. 300, 350 రన్స్ చేయకుండా సౌతాఫ్రికా ఈజీగా భారత్‌ను ఓడిస్తుంది. ఈ గెలుపు క్రెడిట్ పూర్తిగా రోహిత్, విరాట్ కోహ్లీదే.యువ ఆటగాళ్లు, కుర్రాళ్లను జట్టులోకి తీసుకురావడం గురించి చాలా మంది మాట్లాడుతున్నారు. కానీ వారు కనీసం 200 పరుగులు కూడా చేయలేరు. కాబట్టి జట్టుకు విజయాలు కావాలంటే కోహ్లీ, రోహిత్‌లను జట్టులో కొనసాగించాల్సిందే. విరాట్ కోహ్లీ సెంచరీతో ఈ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతను ఏడు సిక్సర్లు కొట్టగా.. రోహిత్ శర్మ మూడు సిక్సర్లు బాదాడు. వారు ఒక కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సిరీస్‌కు ముందు సిడ్నీలోనూ వారు ఇదే తరహాలో రాణించారు.సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ పరాజయం అనంతరం భారత జట్టు పరిస్థితి దారుణంగా తయారైంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ విజయం ఉపశమనం కలిగించింది. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్నట్లు కోహ్లీ, రోహిత్ అవసరం జట్టుకు ఉంది. కోహ్లీకి 37, రోహిత్‌కి 38 ఏళ్ల వయసు. అయినా వారు అద్భుతంగా ఆడారు. వారు గనుక పరుగులు చేయకపోయి ఉంటే సౌతాఫ్రికా ఈ మ్యాచ్‌ను చాలా సునాయసంగా గెలిచేది.'అని మహమ్మద్ కైఫ్ పేర్కొన్నారు.



# దర్శకుడు శాంతారామ్ బయోపిక్

## సంధ్య పాత్రలో ప్రముఖ నటి తమన్నా

నటి తమన్నా భాటియా వరుసగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విభిన్నమైన పాత్రలతో జోరు మీదున్నారు. ఇటీవల ఓదెలా 2లో శక్తివంతమైన పాత్రతో, అలాగే అజయ్ దేవగన్ నటించిన రైడ్ 2లో ఆకట్టుకునే రోల్‌తో ప్రేక్షకులను మెప్పించిన ఆమెకు ఇప్పుడు మరో బిగ్ ఆఫర్ వచ్చినట్టు చిత్ర పరిశ్రమలో టాక్ నడుస్తోంది. తాజా సమాచారం ప్రకారం, ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు ..వీ. శాంతారాం జీవితకథ ఆధారంగా బయోపిక్ రూపొందించనుండగా, అందులో తమన్నా ఒక ముఖ్య పాత్రలో కనిపించ బోతున్నారు. అందులో ఆమె, శాంతారం భార్య అయిన ప్రముఖ నటి సంధ్య పాత్రను పోషించనున్నట్లు చెప్పకుంటున్నారు. హిందీ, మరాఠీ సినిమాల్లో సాంధ్య ఓ ప్రముఖ నటి. వీ. శాంతారాం దర్శకత్వంలో ఆమె నటించిన అనేక చిత్రాలు అప్పట్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. అందువల్ల సాంధ్య పాత్ర ఈ బయోపిక్‌లో అత్యంత ప్రాధాన్యమైనదిగా భావిస్తున్నారు. ఈ బయోపిక్‌కు 'చిత్రపతి వీ. శాంతారాం' అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ చతుర్వేది వీ. శాంతారాం పాత్రలో నటించనున్నాడు. ఆయన కెరీర్‌లో ఇది భిన్నమైన, ప్రతిష్టాత్మక పాత్ర అవుతుందని పరిశ్రమ అంచనా వేస్తోంది. ఈ చిత్రాన్ని 'నటసామ్రాట్' సినిమాతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు అభిజిత్ దేశ్‌పాండే తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలు, పాత్రల లోతును చూపడంలో ఆయనకు ఉన్న నైపుణ్యం దృష్ట్యా ఈ సినిమా కూడా ప్రత్యేకంగా నిలవొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కథ విన్న వెంటనే తమన్నా ఈ పాత్రపై ఆసక్తి చూపి అంగీకరించినట్లు తెలుస్తోంది. గత కొన్నేళ్లుగా పాత్రలు ఎంపికకి కొత్త ప్రాధాన్యం ఇస్తున్న ఆమెకి, ఈ పాత్ర మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని సమాచారం. వీ. శాంతారాం సినీరంగానికి చేసిన సేవలు, ఆయన వినూత్న ప్రయోగాలు, వ్యక్తిగత జీవితం ఇలా ఎన్నో అంశాలను ఈ బయోపిక్‌లో చూపించనున్నారు.ఈ చిత్రం బాలీవుడ్‌లో మరో ప్రతిష్టాత్మక బయోపిక్‌గా నిలుస్తుందని, అలాగే తమన్నా నటనకు కొత్త మైలురాయి అవుతుందని అభిమానులు, ఫిల్మ్ సర్కిల్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.



# రాజ్ నిడుమోరుతో సమంత ఏడడుగులు

## రూమర్స్‌ను నిజం చేసిన జంట



టాలీవుడ్ స్టార్ నటి సమంత గత కొన్ని రోజులుగా నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. అందుకు కారణం రెండో పెళ్లే. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరుతో సమంత డేటింగ్‌లో ఉన్నారంటూ గత కొంత కాలంగా తెగ ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. త్వరలో వీరు పెళ్లి చేసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు ఆ రూమర్సే నిజమయ్యాయి. సామ్-రాజ్ వివాహ బంధంతో ఒక్కటయ్యారు. కోయంబత్తూర్‌లోని ఇషా యోగా సెంటర్లో గల లింగ భైరవి ఆలయంలో వీరి వివాహం జరిగింది. దక్షిణాది సంప్రదాయం ప్రకారం వీరు పెళ్లి చేసుకున్నారు. ఎరుపు రంగు కంచిపట్టు చీరలో సమంత ఎంతో అందంగా రెడీ అయ్యారు. ఉదయం నిశ్చితార్థం, ఆ వెంటనే పెళ్లి కూడా జరిగిపోయింది. ఈ వేడుకకు దగ్గరి బంధువులు, స్నేహితులు హాజరయ్యారు. ఈ శుభవార్తను సమంత ఇన్‌స్టా వేదికగా అభిమానులతో పంచుకుంది. ఈ మేరకు పెళ్లి ఫొటోలను కూడా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇవి చూసిన నెటిజన్లు, అభిమానులు సామ్-రాజ్ జంటకు శుభకాంక్షలు చెబుతున్నారు. పలువురు సెలబ్రిటీలు సైతం శుభాకాంక్షలు చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# 'నన్ను జడ్జ్ చేయండి'.. అషు రెడ్డి బోల్డ్ లుక్ వైరల్



సోషల్ మీడియాలో నిత్యం ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేస్తూ వార్తల్లో నిలిచే పేరు అషు రెడ్డి. డబ్స్మాష్ వీడియోలతో 'జూనియర్ సమంత'గా గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ, తక్కువ సమయంలోనే స్టార్ సెలబ్రిటీ హోదాను దక్కించుకున్నారు. వెండితెరపై కనిపించింది తక్కువే అయినా, సోషల్ మీడియాలో మాత్రం అగ్ర హీరోయిన్లకు ఏమాత్రం తీసిపోని ఫాలోయింగ్ను సొంతం చేసుకున్నారు. తన గ్లామర్తో, బోల్డ్‌నెస్తో ఇంటర్నెట్ను షేక్ చేయడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య.

తాజాగా అషు రెడ్డి తన వెకేషన్కు సంబంధించిన ఫొటోలను ఇన్స్టాగ్రామ్లో పంచుకున్నారు. ప్రస్తుతం ఆమె బాహామాస్లోని అందమైన లొకేషన్లలో చిల్ అవుతున్నారు. అక్కడ దిగిన ఫొటోలలో.. లైట్ ఆలివ్ గ్రీన్ కలర్ డ్రెస్సు ధరించి ఎంతో స్టైలిష్గా, గ్లామరస్గా దర్శనమిచ్చారు. సూర్యకాంతిలో చేతులతో లవ్ సింబల్ పెడుతూ, తన వంపుసొంపులతో నెటిజన్లను కట్టిపడేస్తున్నారు. ముఖ్యంగా ఆమె ఇచ్చిన బోల్డ్ పోజులు, "నన్ను జడ్జ్ చేయండి" అంటూ పెట్టిన క్యాప్షన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆమె కాన్ఫిడెన్స్కు, గ్లామర్కు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. నితిన్ హీరోగా నటించిన 'చల్ మోహన్ రంగ' చిత్రంతో అషు రెడ్డి ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత బిగ్ బాస్ రియాలిటీ షోలో పాల్గొని తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. హౌస్లో ఉన్నన్ని రోజులు తనదైన ఆటతీరుతో, గ్లామర్తో ఆకట్టుకున్న ఆమె, బయటకు వచ్చాక తన క్రేజ్ను రెట్టింపు చేసుకున్నారు. ఆ మధ్య సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో చేసిన బోల్డ్ ఇంటర్వ్యూలు ఆమెను ఇంటర్నెట్ సెన్సేషన్గా మార్చేశాయి. ఆ ఇంటర్వ్యూల ద్వారా వచ్చిన పబ్లిసిటీతో ఆమె పాపులారిటీ అమాంతం పెరిగిపోయింది.

ప్రస్తుతం అషు రెడ్డి సినిమాల కంటే విదేశీ పర్యటనలు, సోషల్ మీడియా ప్రమోషన్లపైన ఎక్కువ దృష్టి సారించారు. తరచుగా దుబాయ్, అమెరికా వంటి దేశాలకు వెళ్తూ.. అక్కడి లగ్జరీ లైఫ్స్టైల్ను ఎంజాయ్ చేస్తున్నారు. ఖరీదైన కార్లు, బ్రాండెడ్ దుస్తులతో ఎప్పుడూ ట్రెండింగ్లో ఉంటారు. నటిగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తూనే, వెబ్ సిరీస్లు, టీవీ షోలతో బిజీగా గడుపుతున్నారు. సినిమా అవకాశాలు లేనప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం అషు రెడ్డి హవా కొనసాగుతూనే ఉంది.





# బలగం వేణు ఎల్లమ్మ

## త్వరలోనే హీరో పేరు వెల్లడిస్తామన్న దిల్ రాజ్

'ఎల్లమ్మ' సినిమా అనౌన్స్ చేసిన రోజు నుంచి ఈ చిత్రాన్ని వరుస ఇబ్బందులు వెంటాడుతున్నాయి. దర్శకుడు వేణు యెుడుగంటి రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్ పట్ల భారీ అంచనాలు ఉండగా, రెండేళ్లుగా హీరో ఎవరు అనే విషయంలో మాత్రం గందరగోళం కొనసాగుతోంది. మొదట ఈ సినిమాలో నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్నాడని ప్రకటించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ కూడా విడుదల చేశారు. అయితే అనుకోని కారణాల వల్ల నాని ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు.తర్వాత ఈ చిత్రంలో నటించేందుకు శర్వానంద్ ఎంట్రీ ఇచ్చారు. కొంతకాలం తర్వాత ఆయనే తప్పుకున్నారు. అనంతరం నితిన్ హీరోగా ఫిక్స్ అయిపోయారని, షూటింగ్ కూడా త్వరలో ప్రారంభమవుతుందని నితిన్ స్వయంగా ప్రకటించారు.కానీ కొన్ని రోజులకే ఆయనను కూడా ఈ చిత్రం నుంచి తప్పించారని సమాచారం. ఇలా వరుసగా ముగ్గురు హీరోలు మారడంతో 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్ భవిష్యత్తుపై ప్రశ్నలు మొదలయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో చివరకు ఈ చిత్రానికి సంబంధించి నిర్మాత దిల్ రాజు క్లారిటీ ఇచ్చారు. గోవాలో జరుగుతున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న దిల్ రాజు మీడియాతో మాట్లాడుతూ.. ఎల్లమ్మ సినిమాకు హీరో ఇప్పటికే ఫైనల్ అయ్యాడు. త్వరలో అధికారిక ప్రకటన విడుదల చేస్తాం. అలాగే హీరోయిన్ వివరాలు కూడా డిసెంబర్‌లో వెల్లడిస్తాం. మా బ్యానర్ నుంచి 2026లో ఆరు సినిమాలు రిలీజ్ అవుతాయి. వాటి వివరాలు త్వరలో వెల్లడిస్తాం. ప్రస్తుతం 'రౌడీ జనార్ధన్' షూటింగ్ జరుగుతోంది' అని తెలిపారు. దీంతో 'ఎల్లమ్మ' సినిమాను ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు ఇది నిజంగా గుడ్ న్యూస్. ఇన్ని మార్పుల తర్వాత కూడా ప్రాజెక్ట్ నిలిచేలా ఉండటం మేకర్స్ నమ్మకాన్ని చూపిస్తోంది. ఇప్పుడు అందరి చూపు కొత్త హీరో, హీరోయిన్ ఎవరన్న దానిపైనే ఉంది.ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుంది అనే దానిపై కూడా త్వరలోనే క్లారిటీ రానుంది. కొద్ది రోజుల క్రితం బలగం అనే చిత్రంతో బిగ్గెస్ట్ హిట్ కొట్టిన వేణు ఇప్పుడు తన రెండో చిత్రంతో ఎలాంటి విజయం అందుకుంటాడో చూడాలి.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNIVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**